Visakha Samacharam
MINI
FUNCTION HALL
@100P/5K
99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 72 విశాఖపట్నం, 23 డిసెంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

దివ్యాంగుల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దివ్యాంగుల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలిమ్ కో జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో దివ్యాంగుల ఉపకరణముల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఎన్ఎంసీ హై స్కూల్ టీపీటీ కాలనీ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.విష్ణుకుమార్ రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు విచ్చేసి ముందుగా దివ్యాంగులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతి ప్రధాని మోడీ ధ్యేయమని అన్నారు. ఇప్పటివరకు సుమారు 30 లక్షల మంది దివ్యాంగులకు ప్రధాని ఆధ్వర్యంలో ఉపకరణాలు అందించారని ఈ ఆర్థిక సంవత్సరంలోపు 50 లక్షల మందికి అందించాలని కృత నిశ్చయముతో ఉన్నారని సమాజంలోని ప్రతి పౌరుడు దివ్యాంగులకు మనోధైర్యం కల్పించి బాసటగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా వారు దివ్యాంగులతో కలిసి వారి కష్టసుఖములను పంచుకున్నారు. స్కూల్ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం పథకం గురించి సంభాషించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, ప్రభుత్వ వయోవృద్ధులు దివ్యాంగులు సంక్షేమ శాఖ సంచాలకులు జె.మాధవి జీవీఎంసీ జోన్ 3 కమిషనర్ విజయలక్ష్మి అలిమ్కో ప్రతినిధి శ్వేత జీవీఎంసీ ఏపీడీ దుర్గాప్రసాద్ మరియు అరుణ్ కుమార్ జామి శ్రీనివాస్ ఉమా శంకర్ అధిక సంఖ్యలో దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తన నేరమే తన మృత్యువు-తన వేధింపులె దారుణ హత్య

పేద ప్రజల్ని వేధించడం, వ్యాపారవేత్తల్ని బ్లాక్మెయిల్ చేయడం, అమాయకులపై దాడులు చేసి డబ్బులు లాక్కోవడం ఇతడి (మృతుడి) వృత్తి. వేధింపులు భరించలేక ప్రజలు అతని ఇంట్లో వారికి ఫిర్యాదులు చేశారు. ప్రజా ప్రతినిధికి కంప్లైంట్లు ఇచ్చారు. ఫలితం దక్కకపోవడంతో చేసేదేమీ లేక అత్యంత దారుణంగా హత్య చేసి చంపేసిన ఘటనలో నిందితులని పోలీసులు మీడియా ముందు హాజరుపరిచారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఆ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. వీటిని చూసిన ప్రజలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఈ ఘటన వెనుక మృతుడు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు. ఈ నెల19 తెల్లవారు జామున ఐ ఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. రౌడీ షీటర్ మహమ్మద్ తారిక్ అలీ(39)తో పాటు ఈ హత్య కేసులో మరో 8 మందిని అరెస్టు చేశారు పోలీసులు. వీరిలో ఒక బాలుడు కూడా ఉన్నాడు.

నిందితుల నుంచి నాలుగు కత్తులు, ఐదు సెల్ ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు పోలీసులు. ఐ ఎస్ సదన్ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన ఈ కేసు వివరాలను సౌత్ ఈస్ట్ డీసీపీ రోహిత్ రాజ్ వెల్లడించారు. స్థానికంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న నిందితులను మృతుడు తారిక్ అలీ ప్రతి నెల లక్ష రూపాయలు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేసినట్లు తెలిపారు. ఇవ్వకుంటే పోలీసులకు పట్టించి వ్యాపారాలు మూసి వేయిస్తానని బెదిరించినట్లు వివరించారు. అంతే కాకుండా అక్టోబర్ నెలలో కర్మన్ ఘాట్‌లోని సామబార్‌లో గొడవ జరిగింది. ఈ గొడవలో మధ్యవర్తిగా మృతుడు వ్యవరించారు. అవతలి వ్యక్తులకు రెండు లక్షలు నష్ట పరిహారం ఇచ్చే విధంగా రాజీ

(మిగతా 2లో)

పోటెత్తిన భక్తులు, క్యూ కట్టిన వీఐపీలు - టీటీడీ కీలక నిర్ణయం

వైకుంఠ ఏకాదశి వేళ తిరుమలకు భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. భక్తులు పోటెత్తుతున్నారు. వీఐపీలు అంచనాలకు మించి భక్తులు తరలి వస్తుండటంలో టోకెన్లు లేని వారిని క్యూ లైన్లలోకి టీటీడీ అధికారులు నిరాకరిస్తున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి నారాయణ తీర్థం వరకు భక్తులు బారులు తీరారు. పెద్ద సంఖ్యలో వస్తున్న ప్రముఖులకు వసతి కల్పించటం అధికారులకు సమస్యగా మారుతోంది.

భక్తుల రద్దీ: తిరుమలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. టికెట్లు లేకుండా సర్వదర్శనానికి వచ్చిన భక్తులను అధికారులు క్యూలైన్లలోకి అనుమతించటం లేదు. ఇప్పటికే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రెండు కిలోమీటర్ల మేరకు క్యూ లైన్ చేరుకుంది. దీంతో, వైకుంఠ ద్వారా దర్శనానికి ఇబ్బంది కలుగుతుందని భావించి టోకెన్ లేని వారిని దర్శనానికి అధికారులు నిరాకరించారు. ప్రస్తుతం క్యూ లైన్‌లో ఉన్నవారికి ఈ అర్ధరాత్రి దర్శనం అయ్యే అవకాశం ఉంది. రేపటి సర్వదర్శన టికెట్లు ఉన్న వారిని సాయంత్రం క్యూ లైన్లలో పంపాలని అధికారులు నిర్ణయించారు.

వీఐపీల రాక: ఇక, శనివారం వైకుంఠ ద్వారా దర్శనం కోసం దేశ వ్యాప్తంగా

(మిగతా 2లో)

తెలుగు రాష్ట్రాల్లో కొత్త కరోనా కేసులు

మరో సారి కరోనా కలకలం మొదలైంది. దేశంలో కొత్త కరోనా వెలుగులోకి రావటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు బయట పడుతున్నాయి. దీంతో, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. అధికారులకు దిశా నిర్దేశం చేసాయి. ఏపీ సీఎం జగన్ అధికారులతో సమీక్ష చేసారు. ముందస్తు చర్యలకు యంత్రాంగం సిద్ధమైంది.

తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త కరోనా కేసులు నమోదవుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాల రాజమండ్రిలో తొలి కోవిడ్ కేసు నమోదైంది. 85 ఏళ్ల మహిళకు కోవిడ్ సోకినట్లు తెలుస్తోంది. శాంపిల్‌ను

(మిగతా 2లో)

మాజీ జేడీ కొత్త పార్టీ సిద్ధం - వెనుక ఉన్నదెవరు, ఎవరికి నష్టం?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీలో మరో కొత్త పార్టీ రానుంది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ నాయకత్వంలో కొత్త పార్టీ ప్రకటనకు కౌంట్‌డౌన్ మొదలైంది. కొంత కాలంగా తాను విశాఖ నుంచే పోటీ చేస్తానని చెబుతున్న లక్ష్మీనారాయణ స్వతంత్రంగా లేదా కొత్త పార్టీ ద్వారా పోటీలో ఉంటానని చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే, ఈ పార్టీలో ఎవరెవరు కలిసి వస్తారు? ఈ పార్టీ ద్వారా ప్రస్తుత పార్టీల్లో ఎవరికి మేలు జరుగుతుంది? ఎవరికి నష్టం చేస్తుందనే చర్చ మొదలైంది.

ఏపీలో కొత్త పార్టీ : ఏపీలో ఎన్నికల వేళ కొత్త పార్టీ ప్రకటనకు రంగం సిద్ధమైంది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన ఈ పార్టీ ఏర్పాటు అవుతోంది. 2019 ఎన్నికల సమయం లోనే లక్ష్మీనారాయణ పార్టీ ఏర్పాటు పైన పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కానీ, కొన్ని ప్రత్యేక కారణాలతో జేడీ ఆ ప్రతిపాదన అప్పట్లో విరమించుకున్నారు. ఆ ఎన్నికల్లో జనసేన నుంచి విశాఖ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత కొంత కాలానికే జనసేనను వీడారు. అప్పటి నుంచి విశాఖ కేంద్రంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభావం వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేసారు. ప్లాంట్ కార్మికుల నిరసనల్లో పాల్గొని మద్దతు ప్రకటించారు.

పార్టీలో ఎవరెవరు : ఇక, ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త పార్టీ ప్రకటనకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఆయన కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. కొందరు రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కూడిన వేదిక ఇప్పుడు పార్టీగా మారుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీలకు భిన్నంగా కొత్త లక్ష్యాలతో పార్టీ ఉంటుందని అందులో ముఖ్య భూమిక పోషిస్తున్నవారు వివరిస్తున్నారు. అయితే, లక్ష్మీనారాయణ ప్రకటించే పార్టీ కారణంగా ఏ పార్టీ ఓటింగ్ పైన

(మిగతా 2లో)

భారత చరిత్రలో కొత్త క్రిమినల్ చట్టాల అమలుతో నవయుగం మొదలు: మోడీ

పార్లమెంటులో 3 క్రిమినల్ శిక్షా స్మృతి బిల్లులు ఆమోదం పొందడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక పెద్ద మార్పు అని, కొత్త పరిణామాల ప్రారంభానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ముఖ్యమైన సంఘటనగా ప్రధాని మోడీ దీనిని అభివర్ణించారు. దీనితో మన దేశంలో వలస పాలన చట్టాలకు కాలం చెల్లిందని అన్నారు.

భారత చరిత్రలో ఈ కొత్త చట్టాలు అమలుతో ప్రజా సేవా, సంక్షేమం విషయంలో నవయుగం ప్రారంభమవుతుందని అన్నారు. ట్విట్టర్ చేసిన పోస్టులో ప్రధాని నరేంద్రమోడీ "భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, 2023, భారతీయ న్యాయ సంహిత, 2023 మరియు భారతీయ సాక్ష్య అధినియం, 2023 ఆమోదించడం మన చరిత్రలో చాలా ముఖ్యమైన ఘట్టమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ బిల్లులు భారతీయ శిక్షా స్మృతి స్థానంలో భారతీయ న్యాయ (రెండవ) సంహిత, క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష (రెండవ) సంహిత, ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష (రెండవ) బిల్లు రూపాంతరం చెందుతాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. సంస్కరణల పట్ల భారతదేశం యొక్క నిబద్ధతకు ఇవి నిదర్శనమని ఆయన తెలిపారు.

ఈ బిల్లులు మన సమాజంలోని పేద అట్టడుగు బలహీన వర్గాలకు మెరుగైన రక్షణను అందిస్తాయని, దేశం యొక్క శాంతియుత ప్రయాణం వైపు పురోగమనానికి ఉపయోగపడతాయని తెలిపారు. దేశద్రోహంపై రాజ్యాంగంలోని కాలం చెల్లిన సెక్షన్లకు భారతదేశం వీడ్కోలు

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

తన నేరమే తన మృత్యువు - తన వేధింపులె దారుణ హత్య

కుదిర్చారు. ఇలా రాజీ కుదిర్చిన నగదును అవతలి వ్యక్తులకు ఇవ్వకుండా అతడి వద్ద ఉంచుకొని సాకులు చెప్ప సాగాడు. దీంతో నిందితులు చోటూ, ముబీన్, కలీం, ఫర్హాజ్, ఆమేర్, ఖలీద్‌లు పథకం ప్రకారం ఇంటి ముందు ఉన్న తారిక్ అలీ పై దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ మనోహర్, ఏసీపీ మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్ మల్లేష్ పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తులు, క్యూ కట్టిన వీఐపీలు - టీటీడీ కీలక నిర్ణయం

ప్రముఖులు తిరుమలకు తరలి వస్తున్నారు. అయిదుగురు సుప్రీం న్యాయమూర్తులో పాటుగా వివిధ హైకోర్టుల నుంచి 35 మంది న్యాయమూర్తులు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. 12మంది మంత్రులు, స్పీకర్ తిరుమలకు చేరుకుంటున్నారు. 11 మంది పాలక మండలి సభ్యులు తిరుమలలోనే మకాం వేసారు. ఇక, పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తిరుమలకు వస్తున్నారు. మరి కొందరు వీఐపీలు వస్తుండటంతో వీరికి వసతి కల్పించటం టీటీడీ అధికారులకు సమస్యగా మారుతోంది. మరో వైపు భక్తుల రద్దీ పెరుగుతోంది. వైకుంఠ ద్వారా దర్శనం కోసం ఇస్తున్న ఆఫ్ లైన్ టికెట్ల నిర్జీత సమయానికి ముందే ప్రారంభించారు. పూర్తయ్యే వరకు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం 27వ తేదీ సంబంధించిన టికెట్లు జారీ చేస్తున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు: శనివారం తెల్లవారుజామున 1.45 గంటలకు వైకుంఠ ద్వారం తెరచుకోనున్నది. రోజుకు 80 వేల మంది భక్తులకు వైకుంఠ దర్శనం కల్పించేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. జనవరి 1 వరకు శ్రీవారి వైకుంఠద్వార సర్వదర్శనం కల్పించనున్నారు. 31 కంపార్టుమెంట్లు నిండిపోవడంతో టొకెట్లు లేని భక్తులను క్యూలైన్లలోకి అధికారులు వదలడం లేదు. దీంతో ఏటీసీ వద్ద టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో భక్తులు వాగ్వాదానికి దిగారు. అటు తిరుపతిలో ఏర్పాటు చేసిన 90 కౌంటర్ల వద్ద గురువారం రాత్రి నుంచే భక్తులు నిరీక్షించారు. తొలి రోజున వీఐపీల తాకిడి, భక్తుల రద్దీతో ఇబ్బందులు లేకుండా వైకుంఠ ద్వార దర్శనం వేళ టీటీడీ ప్రత్యేక చర్యలు ప్రారంభించింది.

తెలుగు రాష్ట్రాల్లో కొత్త కరోనా కేసులు

జీనోమ్ సీక్వెన్స్ ల్యాబ్‌కు అధికారులు పంపించారు. ఏలూరులో మరో కరోనా కేసు నమోదైంది. కొత్త వేరియంట్ నేపథ్యంలో ర్యాండమ్ చేసిన వైద్యులు ఓ ప్రయివేటు మెడికల్ కాలేజ్ వైద్యుడికి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారించారు. వేరియంట్ నిర్ధారణ కోసం శ్వాబ్‌ను హైదరాబాద్ లోని జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్‌కు పంపారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి వేరే రాష్ట్రాలకు ఎక్కడకు వెళ్లి రాలేదని అధికారులు వెల్లడించారు.

ఇటు హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో ఇద్దరు చిన్నారులు కరోనా బారిన పడ్డారు. నాలుగైదు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఊపిరి పీల్చుకోవటంలో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. 14 నెలల చిన్నారికి కరోనా సోకింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా వ్యాప్తితో ఎంజీఎం సిబ్బంది అప్రమత్తయ్యారు. మాస్క్ లేనిదే ఆసుపత్రిలోకి అనుమతించటం లేదు. కోవిడ్ సోకినట్లుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తెలంగాణలో కొత్తగా 6 కరోనా కేసులు నమోదు కాగా, ఇప్పటి వరకు 2 కేసులు నమోదయ్యాయి, 16 కేసులు హైదరాబాద్ లోనే నమోదైనట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. దీంతో సోషల్ డిస్టన్స్, మాస్క్ వినియోగం పైన నిపుణులు సూచనలు చేస్తున్నారు.

మాజీ జేడీ కొత్త పార్టీ సిద్ధం - వెనుక ఉన్నదెవరు, ఎవరికి నష్టం?

పడుతుంది. ఎవరికి మేలు చేసే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. టీడీపీ, జనసేన పొత్తుతో ముందుకు వెళ్తున్న వేళ ఒక ప్రధాన పర్టానికి చెందిన ఓట్ బ్యాంక్ పవన్‌కు మద్దతుగా ఉందని, ఆ ఓటింగ్ తమ వైపు మళ్లుతుందని టీడీపీ అంచనా వేస్తోంది. కానీ, తాజాగా లోకేష్ చేసిన వ్యాఖ్యలతో కాపుల్లోని కొందరు టీడీపీతో పవన్ పొత్తును ఇప్పటికే వ్యతిరేకిస్తున్నారు.

ఎవరిపైన ప్రభావం : తాజాగా మాజీ ఎంపీ హరిరామ జోగయ్య రాసిన లేఖ రాజకీయంగా కలకలం రేపుతోంది. గతంలో పవన్‌తో కలిసి పని చేసిన పలువురు కాపు నేతలు సైతం జనసేన కాదని బయటకు వచ్చారు. ఇప్పుడు లక్ష్మీనారాయణ పార్టీ ప్రకటిస్తే వారు సహకరించే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. వైసీపీ, టీడీపీ-జనసేనను వ్యతిరేకించే వారికి లక్ష్మీనారాయణ పార్టీ వేదికగా నిలుస్తుందనే విశ్లేషణలు మొదలయ్యాయి. అయితే, లక్ష్మీనారాయణ తన పార్టీ ప్రకటనతో పాటుగా లక్ష్యాలు, ఎవరివరు పార్టీలో ప్రధాన భూమిక పోషిస్తున్నారనేది స్పష్టత వచ్చిన తరువాత ఆ పార్టీ ఏపీలో ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే అంచనాల పైన క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

భారత చరిత్రలో కొత్త క్రిమినల్ చట్టాల అమలుతో నవయుగం మొదలు: మోడీ

పలుకుతుందని ప్రధాని మోడీ.

ఇదిలా ఉండగా నిన్న పార్లమెంటు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధీనియం అనే 3 శిక్షా స్మృతులను ఆమోదించింది. ఈ బిల్లులు 1860 భారతీయ శిక్షా స్మృతి, 1898 క్రిమినల్ ప్రొసిజర్ స్మృతి, 1872 భారతీయ సాక్ష్యాధారాల చట్టం స్థానంలో చట్టాలుగా అమలవుతాయి. ఈ మూడు బిల్లులు చట్టాలుగా ఈ ఏడాది చివరి నాటికే అమలులోకి రానున్నాయి. ఈ బిల్లులు చట్ట రూపం దాల్చితే ఎఫ్ఆర్ నుండి చివరకు తీర్పు వరకు అన్నీ ఆన్‌లైన్ అవుతాయి.

నేడు అనకాపల్లి కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన కుంచా వారి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఆలయ నిర్వహకులు తెలిపారు. 200 సంవత్సరాల చరిత్ర గల కుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవానికి అనకాపల్లి జిల్లా ప్రజలు తరలి వస్తారు. ఉత్సవం సందర్భంగా ఆలయ నిర్వహకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్థానిక చింతామణి వీధిలో బంగారు వర్తకుల సంఘం ఆధ్వర్యంలో జస్ట్ డాన్స్ కార్యక్రమం, చేపల బజారు వద్ద దాడి ఇది రా నా బ్రాండ్ డ్యాన్స్ ప్రోగ్రాం, వన్ వే ట్రాఫిక్ జంక్షన్ వద్ద స్టార్ట్ ది నైట్ డాన్స్ ప్రోగ్రాం, బండి గాడి వీధి జంక్షన్ వద్ద బ్రో ఐ డోంట్ కేర్ 2023 డాన్స్ షో, శ్రీనివాస మెటల్ స్టార్ట్ వద్ద అతగతండి వచ్చి చూడండి ది సెలబ్రెటీస్ తో డాన్స్ షో, మెయిన్ రోడ్డు సిఎంఆర్ వద్ద బుర్రకథ ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన నేలవేషాలు అమ్మవారి ఊరేగింపులో చోటు చేసుకుంటాయి అన్నారు. మందు గుండు సీతారామయ్య వారి బాణాసంచా కార్యక్రమానికి హైలెట్‌గా నిలుస్తుంది అన్నారు. కుంచా వారి వారసులు కుంచా బాబురావు, కుంచా వీరభద్రరావు, కుంచా అది బాబు, కుంచా చిన్ను, కుంచా నందీశ్వర రావు, కుంచా చిట్టిబాబు వారి పర్యవేక్షణలో ఉత్సవం జరుగుతుందన్నారు. అలాగే ఆలయ ఉత్సవ కమిటీ గౌరవ చైర్మన్ పాంత్రంకి సత్యారావు, కొమ్మోజు రామకృష్ణ, కోరుకొండ శివ, మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ఈ ఉత్సవానికి ప్రజా ప్రతినిధులను అందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు. పట్టణ పోలీస్ శాఖ సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలంటూ న్యాయవాదుల నిరసన

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఏపీ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన ఏపీ భూహక్కుల చట్టం వల్ల ఆక్రమణలు ఎక్కువై అమాయకులు బలైపోతారని న్యాయవాదులు మండిపడ్డారు. ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలలో భాగంగా యలమంచిలిలో న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించారు. యలమంచిలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ నుంచి మార్కెట్ సెంటర్ వద్ద అంబెద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకుని భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం యలమంచిలి తాశీల్దార్ ఎస్.రాణి అమ్మాజికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ భూహక్కు చట్టంతో రైతులు, భూయజమానులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-27 ఆఫ్ 2023లో పొందుపర్చిన అంశాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్ పట్నాయక్, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాస్, లాలం రమణ మూర్తి, కసిరెడ్డి ప్రసాద్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి : టిటిడి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వ్యయం చేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు తెలియజేశారు. దీనిలో భాగంగా శనివారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకము విశేష ప్రసాద నివేదనలు, సేవా కాలములు, తీర్థ గోష్టి అనంతరము భక్తులు అందరికీ రాత్రి 7 గంటల వరకు సర్వదర్శన సౌకర్యము ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు.

కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి సన్నిధిలోను ఉపాలయాలలోనూ నిత్య కార్యక్రమములు పూర్తి చేసిన అనంతరము తెల్లవారు జామున మూడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దర్శన ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు. దీనిలో భాగంగా ఆలయంలో క్యూలైన్లు భక్తుల సౌకర్యార్థం దేవాలయం చుట్టూ పెండాల్పు భక్తులందరికీ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచిత ప్రసాదము పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు. స్వామివారి విశేషంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని పుణ్య కోటి వాహనము పై అధిష్ఠింపజేసి రంగనాథ స్వామి అలంకరణలో తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు ప్రత్యేక దర్శన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు రంగనాథ స్వామి అలంకరణలో ఉన్న స్వామివారితో పాటు గోదాదేవి అమ్మవారు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారు బుల్లి కృష్ణుడు శ్రీ సీతారామ స్వామి వారు బుల్లి రాముడు ప్రాకార పెరుమాళ్, శయన పెరుమాళ్ళు వారిని పుణ్యకోటి వాహనము, రాజాధిరాజ వాహనము, పొన్న వాహనము గజ వాహనము, అశ్వ వాహనము, హంస వాహనము, ఆంజనేయ వాహనము, పల్లకీలో అధిష్ఠింపజేసి ఒకేసారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ప్రపంచంలో ఏ దేవాలయంలో కూడా ఈ విధంగా ఒకేసారి తిరువీధి సేవ నిర్వహించడం ఉపమాక దేవస్థానంలో మాత్రమే ఉన్నదని ఈ రకమైన సేవ మరి ఎక్కడా లేకపోవడం విశేషంగా వారు చెప్పారు. శనివారం రాత్రి నుండి స్వామివారి యొక్క రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ద్రవిడ వేద ప్రబంధ పారాయణం పది రోజులపాటు జరుగుతుందని వారు చెప్పారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు.

5,433 వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

విజయనగరం: వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం క్రింద ప్రతినెలా గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు, వారి ఆరోగ్య పరిరక్షణకు బేక్ హోం రేషన్‌లో భాగంగా అందిస్తున్న పోషహార కిట్ల పంపిణీ జిల్లాలో శుక్రవారం ప్రారంభమ యింది. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, బసిడిఎస్ సూపర్ వైజర్లు పంపిణీని ప్రారంభించారు. తొలిరోజు 5,433 మంది గర్భిణులు, బాలింతలకు కిట్లను అందజేశారు. ఒక్కో కిట్‌లో రాగిపిండి రెండు కిలోలు, అటుకులు ఒక కిలో, ఎండు ఖర్జూరం పావుకిలో, బెల్లం పావు కిలో, శెనగ చిక్కీ పావు కిలో అందించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1372 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని 15,076 మంది గర్భిణులు, బాలింతలకు ఈ కిట్లను పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటిరోజు 5,433 మందికి అందజేశారు. అవసరమైన కిట్లన్నీ ఇప్పటికే ఆయా మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు చేరుకున్నాయి. మిగిలిన వాటిని శనివారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

కార్పొరేషన్ల నిధులు దారి మళ్లించిన వైసిపి ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నిరుపేద వెనుకబడిన వర్గాలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే సదుద్దేశంతో ఏర్పాటు అయిన కుల వృత్తుల కార్పొరేషన్లను వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్టో కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఆ నిధులను దారి మళ్లించి బీసీ ఎస్సీ ఎస్టీ కులవృత్తులు చేసుకునే వారికి అన్యాయం చేశారని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పార్లమెంట్ కార్యాలయంలో బీసీ నాయకులుతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శలు చేశారు. నవరత్న పథకాల నిధులనే కార్పొరేషన్ నిధులుగా చూపిస్తూ అంకెలు గారడీ చేస్తున్నారని కార్పొరేషన్ ద్వారా ఏ సామాజిక వర్గానికి ఉపాధి అందడం లేదని, కానీ వైసీపీ నాయకులు కార్యకర్తలకు ద్వారా గౌరవ వేతనం అందిస్తున్నారని దీంతోపాటు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రోటోకాల్ దర్శనం కూడా ఏర్పాటు చేశారని వైసిపి కార్యకర్తలకు ఉపాధి కల్పించారే తప్ప ఈ సామాజిక వర్గానికి న్యాయం చేయలేదని నాగ జగదీష్ జగన్‌రెడ్డి పై ఘాటుగా మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల 50 వేల మందికి 2,300 కోట్లు ఖర్చు చేశారని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1 లక్ష 80 వేల మందికి 2,500 ఖర్చు చేశారని, కాపు కార్పొరేషన్ ద్వారా 14415కోట్లు ఖర్చు చేశారని, అప్పట్లో ప్రభుత్వం సంక్షేమ పథకాలో సంబంధం లేకుండా కేవలం స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు ఇచ్చిన రుణాలే తప్ప జగన్‌మోహన్ రెడ్డి లాగా మాయలు, మోసాలు చేసి, బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేయలేదని, ఇదే కాకుండా బీసీ ఎస్సీ ఎస్టీలకు ఫెడరేషన్‌ల ద్వారా రుణాలు ఇచ్చారని, జగన్ అధికారంలోకి వచ్చాక సామాజిక భద్రత పింఛన్లు, ఉపకార వేతనాలు, చేయూత, వాహన మిత్ర, చేదోడు, నేతన్న నేస్తం, ఆసరా తదితర పథకాలకు బడ్జెట్లో కేటాయించిన నిధులనే కార్పొరేషన్ పద్దులో చూపిస్తున్నారని ఆయా పథకాలలో లబ్ధి పొందే వారిని సామాజిక వర్గాలుగా విభజించి వారికి వెచ్చించిన మొత్తాన్ని ఆ వర్గాల కోసం ఏర్పాటుచేసిన కార్పొరేషన్లలో మళ్లీ లెక్కలు చూపిస్తున్నారని, ఇటువంటి మాయలు చేసి, ప్రజలను మభ్యపెట్టి మాయ చేస్తున్న వంచ చర్యలను ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని జగన్ రెడ్డి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, బీసీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్లించిన ఘనుడని జగన్ రెడ్డి గారడీలను ప్రజలు ఇప్పటికే గమనించారని రానున్న ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలోకి కలపడానికి సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ నారాయణరావు, మాదం శెట్టి నీలబాబు, కోట్ని రామకృష్ణ, మల్ల శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 23-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : శు. ఏకాదశి ఉ. 08.01
నక్షత్రం : భరణి రా. 10.11
వర్జ్యం : ఉ. 08.17 ల 09.48

విద్యుత్ బిల్లులు పెంపును వ్యతిరేకిస్తూ బిజెపి ధర్నా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యుత్ బిల్లులు ఇష్టారాజ్యంగా పెంచేసి ప్రజలను నట్టేట ముంచేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ల పాలనలో ఎనిమిది సార్లు కరెంట్ చార్జీలు పెంచారు అన్నారు. గతంలో కన్నా రెండు నుంచి మూడు రెట్లు చార్జీలు పెంచడంతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని ఆరోపించారు. శీతాకాలంలో కూడా కరెంటు కోతలు విధిస్తున్నారు అంటే ప్రభుత్వ వైఫల్యం అన్నారు. విద్యుత్ వినియోగం ఉత్పత్తి అంచనా వేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కరెంట్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రాష్ట్ర స్పోక్స్ పర్సన్ ఈశ్లే శ్రీరామమూర్తి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కర్రి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చదరపు నాగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు, భక్త సాయిరాం, పుడ రమేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జనసేన నూతన కార్యాలయంలో పార్టీలోకి చేరిన పలువురు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండల జనసేన పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించిన అనంతరం మండలంలో గుండ్రుబల్లి పంచాయతీ నుంచి జనసేన నాయకులు సుంకర బుల్లిబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. వీరికి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ కుమార్ నూతన కార్యాలయంలో స్వయంగా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను, నియమాలను క్రమశిక్షణతో పాటిస్తూ పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవం నాడు పార్టీలో చేరికలు జరగడం చాలా శుభ పరిమాణం అని ఇలాగే ఇక ముందు కూడా చేరికలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం బాబ్జి, కొలగాని భాస్కర్, నాని, ఇతర నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 23-12-2023

ఆధ్యాత్మిక సాధన

కొన తెలిసి కొండ మీద కొన తెలిసి రాళ్లతో ఉన్న మార్గంలో చెప్పులు లేకుండా నడవడం సులభం కానీ ఆధ్యాత్మిక సాధన మాత్రం కష్టం అని అన్నారు.

రెండు కర్రల మధ్య తీగ కట్టి ఆ తీగల మధ్య నడవడం ఆధ్యాత్మిక సాధన కంటే తేలిక అన్నారు.

ఎండుకని వీరు ఆధ్యాత్మిక సాధన అంత కష్టం అని అన్నారు. ఏముంది అందులోచూద్దాం ఇప్పుడు.

మనం అందరము ఏటిలో అన్ని కానీ కొన్ని కానీ క్రమం తప్పకుండా చేస్తున్నాం కదా. ఇవే కదా ఆధ్యాత్మిక సాధనలు! చూడండి!

1) రోజు కొంత సమయం పూజ చేస్తే అది ఆధ్యాత్మిక సాధన కాదా?

2) తీసుకున్న మంత్రం నిర్ణీత సంఖ్యలో జపం చేస్తే అది ఆధ్యాత్మిక సాధన కాదా?

3) ప్రతి రోజు గుడికి వెళ్లి దర్శనం చేసుకొని వస్తే అది ఆధ్యాత్మిక సాధన కాదా?

4) ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేస్తే అది ఆధ్యాత్మిక సాధన కాదా?

5) ప్రతిరోజు సత్ గ్రంథాలు, మహాత్ముల చరిత్ర క్రమము తప్పకుండా చదివితే అది ఆధ్యాత్మిక సాధన కాదా?

6) ప్రతి రోజు ముఖ పుస్తకంలో పోస్టు పెడుతూ వారి స్పందనలకి పొంగిపోతూ, స్పందించపోతే రచ్చ రచ్చ చేస్తూ ఉంటే, అది ఆధ్యాత్మిక సాధన కాదా?

ఇలా ప్రశ్నించుకుంటు పోతే ఈ లిస్ట్ పెరిగిపోతుంది కానీ, దురదృష్టవశాత్తు ఇవేవీ ఆధ్యాత్మిక సాధనలు కావు.

మరేంటి? అని కన్నెర్ర చేస్తున్నారా? ఒక్క క్షణం ఆగండి.

మీరు వృత్తి విద్యా కోర్సులలో చేరడానికి ప్రవేశ పరీక్ష రాస్తారు కదూ, ఎందుకు అంటే మీకు ఆ విద్యార్జనకి అర్హత ఉంది నిరూపించడానికి అంతే కదా, అలానే పైవన్నీ ఆధ్యాత్మిక సాధన చేయడానికి మీకు కావాల్సిన అర్హతలు.

ఎంతో అహంకారం, మమకారం పేరుకుపోయిన మనకి, ఎప్పుడూ క్షణం తీరిక లేకుండా ఒక ఆలోచన నుండి ఇంకో ఆలోచనపైకి జంప్ చేసే మనస్సుకు పైవన్ని వాటిని జయించే లేదా అధిగమించే సాధనలు.

అయితే ఏటిలో నైపుణ్యం సంపాదించాక ఆధ్యాత్మిక సాధనలు మొదలు పెట్టాలా?

అంటే అక్కరలేదు అనేది జవాబు.

పై వాటికీ మీఆధ్యాత్మిక సాధనకు సంబంధం లేదు.

అవి చేస్తూ, ఇవి కూడా చెయ్యాలి.

ఇంతకీ ఆధ్యాత్మిక సాధనలు అంటే ఏమిటి అని అడుగుతారా?

సరే వినండి

1) బహిర్ముఖంగా ఉన్న మనస్సును అంతర్ముఖం చేసి ఎఱుక కోల్పోకుండా ఉండే సాధన, ఆధ్యాత్మిక సాధన!

2) ఇంత వరకు మనని ఎవరో గమనిస్తున్నారు అన్న దృష్టి కోణంతో ఉన్నాము. అలా కాకుండా మనని మనం అనుక్షణం గమనిస్తూ ఉండడం ఆధ్యాత్మిక సాధన.

3) మనస్సుని ఏదైనా ఒక విషయం పై కనీసం ఒక 20 నిముషాలు వేరే ఆలోచన రాకుండా చూడటం ఆధ్యాత్మిక సాధన.

4) రైతు కలుపు మొక్కలు పీకివేసినట్టు, మనలో వచ్చే పనికి రాని ఆలోచనలను పీకి వేయడం ఆధ్యాత్మిక సాధన.

అలానే పనికి రాని, ఉపయోగం లేని, మాటలు మాట్లాడకుండా, మౌనంగా ఉండడం కూడా ఆధ్యాత్మిక సాధన.

5) మన వాస్తవాలకి మన ఆలోచనలే కారణం అని గ్రహించి, ఏ వాస్తవాన్ని సృష్టించాలో మనమే నిర్ణయం తీసుకొని, ఆ వాస్తవానికి ఇతరులని భాద్యునిని చేయకపోవడం ఆధ్యాత్మిక సాధన.

6) నిరంతరం జిజ్ఞాసాపరులై, జ్ఞాన సముపార్జనకి, తేనెటీగ పువ్వుల నుంచి తేనె పువ్వులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్రహించినట్టు, మనము కూడా మహాత్ముల దగ్గర నుండి అంత తేలికగా జ్ఞానం గ్రహించడం ఆధ్యాత్మిక సాధన.

7) 24X7 దైవ నామం ద్వారానో లేదా ఇంకేదైనా విధంగా అయినా, పరమాత్మని స్మరణ చేయడం ఆధ్యాత్మిక సాధన.

8) మనని మనం పరీక్ష చేసుకుంటూ, కావాల్సిన మార్పులు మన ఉన్నతి కోసం చేసుకుంటూ, ఈ జన్మ తీసుకున్నందుకు మనము జన్మ తీసుకోక ముందు ఉన్న స్థితికి విలువ జోడించడం (ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఒక వస్తువుకి విలువ పెంచి దాని అమ్మకాలు పెంచి నట్టు, దీనిని ఆంగ్లంలో value added అంటారు) ఆధ్యాత్మిక సాధన

9) కావాల్సిన సాధన చేస్తూ, ఈ జన్మని ఆఖరిది చేసుకుంటూ, మళ్ళీ ఈ భూమి మీదకి జన్మ తీసుకొని రాకుండా, (ఎందుకంటే భూమిని పాఠశాల అంటారు కాబట్టి) చేసుకోవడం ఆధ్యాత్మిక సాధన.

10) అన్నిటికన్నా ముఖ్యంగా, మనని మనం నిమిత్త మాత్రభావముతో ఆ పరమాత్మ చేతిలో పనిముట్టుగా మారి నిరంతరం, తరంతరం ఆయన సేవకే మన ఉనికిని సార్థకం చేసుకోవడం ఆధ్యాత్మిక సాధన.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) టెండరు ప్రకటన నెం. eT-West-WAT-41-2023, తేదీ: 19.12.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ KK-II లైను నందు కాకినాడా-కనగానా స్టేషనుల మధ్య కి.మీ. 367/22-24 వద్ద బెడర్ బ్రాకింగ్ నెం. KK-99 బదులు LHS రిప్లేసుట.

అంచనా విలువ ₹ 3,40,11,023.19. బయానా ₹ 3,20,100.00.

(2) టెండరు ప్రకటన నెం. eT-West-WAT-42-2023, తేదీ: 19.12.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ KK-II లైను నందు డివిజనల్ ఇంజనీరు (వర్క్స్)/వాల్తేరు వారి పరిధిలో జగదల్‌పూర్ స్టేషన్ వద్ద రెండు బోగీ షెడ్ ఫారం పిట్లను నిర్మాణం చేయుట.

అంచనా విలువ ₹ 42,09,243.71. బయానా ₹ 84,200.00.

పని పూర్తి చేయు కాలం: (వి.నెం. 1 కొరకు) 12 (పన్నెండు) నెలలు & (వి.నెం. 2 కొరకు) 06 (ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: (అన్ని టెండర్లకు) 11.01.2024లో 1500 గంటలు.

టెండరు నంబరుతోపాటు పూర్తి వివరాలు, టెండరు ఫారం, టెండరు నిబంధనలు మరియు టెండరు నోటీసు మొదలైనవి ఇంజనీరు (వర్క్స్)/వాల్తేరు వారి కార్యాలయం నుండి పని దినాలలో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు కార్యాలయ పనివేళల్లో కార్యాలయం నుండి పొందగలరు. టెండరు నోటీసు మరియు టెండరు నిబంధనలు www.irepS.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరిన్ని వివరాలకు టెండరు నోటీసు చూడగలరు.

డివిజనల్ ఇంజనీర్ (వర్క్స్)/వాల్తేరు

PR-918/O/23-24

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపిని చిత్తుగా ఓడించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపిని, దానికి మద్దతుగా నిలిచే పార్టీలను రాబోవు ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడిరచాలని ఇండియా వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

మోడీ ప్రభుత్వం నిరంకుశత్వం, 146 మందిల ఎంపిల సస్పెన్షన్, ప్రజాస్వామ్యంపై దాడిని ఖండిస్తూ వేదిక ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కాంగ్రెస్ నగర కార్యదర్శి జి.గోవిందరావు ఆప్ రాష్ట్ర కన్వీనర్ డా॥ శితల్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి వై.కొండయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విపక్ష పార్టీలకు చెందిన 146 మంది ఎంపిలను సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసిందని దుయ్యబట్టారు. ఈనెల 13 పార్లమెంటులో ఇద్దరు ఆగంతుకులు ప్రవేశించి కెమికల్ కేన్లతో పొగదాడి చేసారు. ఎంపిలను భయభ్రాంతులను చేసారు. వీరికి పార్లమెంటులో ప్రవేశానికి పాసులు ఇచ్చినది మైసూరు బిజెపి ఎంపి దీనిపై ఉభయసభల్లోను హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని, సమగ్ర చర్య జరగాలని విపక్ష ఎంపిలు పట్టుబట్టితే దీన్ని తిరస్కరించి ఎంపిలను సస్పెండ్ చేయడం భారత ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ పార్లమెంటుకే రక్షణ లేని మోడీ ప్రభుత్వం ప్రజలను దేశాన్ని ఎలా రక్షిస్తుంది. దేశరక్షణ ఎత్తల కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఈఘటన తెలియచేస్తోంది.

విపక్ష సభ్యులను ముకుమ్మడిగా సస్పెండ్ చేసి పార్లమెంటులో విపక్షం లేకుండా ప్రజా వ్యతిరేక బిల్లులను బిజెపి ప్రభుత్వం పాస్ చేసుకుంది. దేశ ప్రజలకివి చీకటి రోజులు. ఈ అమానుషాన్ని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, టిడిపి, జనసేన పార్టీలు ఖండిరచక పోవడం అన్యాయం. ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవాలనుకునే ప్రతి పార్టీ, సంస్థ, ప్రజలు మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఖండిరచాలి. రాబోవు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వక్తలు కోరారు.

కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, సిపిఐ నాయకులు విమల, రాంబాబు, సిపిఎం నాయకులు వి.క్రిష్ణారావు, ఎం.సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో ఘనంగా జరిగిన గణిత దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ క్యాంపస్‌లో గణిత దిగ్గజం సర్ శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఘనంగా నిర్వహించారు తొలుత సంస్థ చైర్మన్ దాడి రత్నాకర్ శ్రీనివాస్ రామానుజన్ గొప్పతనం గురించి ఇంజనీరింగ్ విద్యార్థులు గణితశాస్త్రం యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు, తర్వాత ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, హెచ్ఓడీ డాక్టర్ సి.హెచ్. ప్రభాకరరావు ఇతర అధ్యాపకులతో కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ శ్రీనివాస్ రామానుజన్ గొప్ప భారతీయ గణిత శాస్త్రజ్ఞుడన్నారు. రామానుజన్‌కు స్వచ్ఛమైన గణితంలో దాదాపు అధికారిక శిక్షణ లేనప్పటికీ, అతను గణిత విశ్లేషణ, సంఖ్య సిద్ధాంతం, అనంతమైన సిరీస్ నిరంతరం కృషి చేశారు, గణిత సమస్యలకు పరిష్కారాలతో సహా వాటిని పరిష్కరించలేమని అతను చెప్పాడు. అనంతరం హెచ్ఓడీ డాక్టర్ సి హెచ్ ప్రభాకరరావు, ఇతర గణిత అధ్యాపకులు తమ అభిప్రాయాలను తెలియజేసి, ఆయన సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో డిప్లొమా, బీటెక్ విద్యార్థులు శ్రీనివాస్ రామానుజన్ గొప్పతనాన్ని తెలియజేస్తూ గణిత రంగంలో అపూర్వమైన సేవలందించి, అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఎన్ని పరిష్కారాలు చూపిన శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని చాటారు. గణిత రంగంలో అతను గణితశాస్త్రంపై అనేక పుస్తకాలను వ్రాసారు, వీటిని ప్రతి గణిత ఉపాధ్యాయుడు ఎంతో ప్రశంసించారు మరియు ఉపయోగించారు. ఉపాధ్యాయులు వివిధ పాటేలు నిర్వహించి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు.

వివాహ కలెక్షన్ ఆవిష్కరణ: మాన్యావర్ సిలికాత్తి సౌత్ కలెక్షన్‌లో నటించిన మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, శోభిత దూళిపాళ్ల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వివాహ వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు మరియు ప్రతీ పండుగ సందర్భంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా అగ్రగామిగా ఉన్న సంస్థ మాన్యవర్. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన వేడుకలకు సంబంధించిన వస్త్రాలను ప్రచారానికి అందించిన మాన్యావర్.. తాజాగా వివాహ కలెక్షన్ లో భాగంగా పంచకచం మరియు వేష్టిక సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మాన్యవర్ విభాగంలో ఇది ఒక అద్భుతమైన మైలురాయి. అంతేకాకుండా ఇది దక్షిణ భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని స్వీకరించడానికి మాన్యావర్ సదా సిద్ధంగా ఉందని చెప్పేందుకు కూడ నిదర్శనంద భావించవచ్చు.

ఈ అద్భుతమైన ప్రారంభానికి గుర్తుగా, మాన్యావర్ #TaiyaarHokarAiye బ్యానర్‌పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్ ను ఆవిష్కరించింది. ఈ ఫిల్మ్ లో బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్ తన వివాహ వేడుక కోసం పంచకచం ధరించి కన్పిస్తారు. ఇందులో ఆయనకు జోడీగా శోభిత దూళిపాళ్ల నటించింది.

క్యాంపెయిన్ లో నటించిన రామ్ చరణ్ మరియు శోభిత జంట.. దక్షిణ భారతదేశం యొక్క వివాహ వేడుకల్లి, వివాహ వేడుకల యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పేదిగా ఉంది. అంతేకాకుండా వారసత్వం మరియు ఆధునికతను సమన్వయాల్లో జోడించడం ద్వారా మాన్యావర్ నిబద్ధతతో స్పష్టంగా కన్పిస్తుంది. ఇక ఇందులో "టైయార్ హొకాకే ఆయే" అనే ట్యాగ్ లైన్ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. చరుడి పాత్రలో కన్పించిన రామ్ చరణ్ తన సొంత వివాహానికి ఆలస్యంగా వస్తాడు. ఆ క్షణంలో వరుడి కోసం ఎదురుచూస్తున్న వధువు ముఖం చిన్నబోతుంది. దాన్ని అర్థం చేసుకున్న వరుడు... తన ఆలస్యానికి కారణం చెప్పి ఆమె మోముపై చిరునవ్వులు చిందేలా చేస్తాడు. ఆ క్షణంలో వధువు హృదయాన్ని గెల్చుకునేందుకు రామ్ చరణ్ చేసేది నిజంగా మీ హృదయాన్ని ద్రవింపజేస్తుంది.

ఈ ఉద్వేగభరితమైన ఫిల్మ్ మరియు మేకింగ్. దక్షిణ భారతదేశంలో వివాహ బంధానికి, సంప్రదాయాలకు ఇచ్చే ప్రాముఖ్యతను చాటిచెప్తుంది. ఈ సందర్భంగా ఉపయోగించే సంప్రదాయ వస్త్రాలు, అందులో భాగమైన పంచకచం యొక్క గొప్పదనాన్ని వివరిస్తుంది.

ప్రగతిపథంలో మీద ఆన్ లైన్ వ్యాపారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ ఏడాది 2023వ సంవత్సరం ముగింపు దశకు చేరుకున్నాది. మీషో ఆన్ లైన్ వ్యాపార యాప్ గణనీయమైన రికార్డులను సాధించినది. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అమరావతి, ఔరంగాబాద్, జెహ్రాడూన్, నెల్లూరు, షాలాపూర్, వరంగల్ వంటి నగరాలతో సహా దేశం నాలుగు చెరగుల మీషో అద్వితీయమైన వ్యాపారం నిర్వహించింది. మీషో ఆన్ లైన్ వ్యాపారం మరింత బలోపేతం చేయుటలో 14 కోట్ల విని యోగదారులు తమ వ్యాపార లావేదీలు నిర్వర్తించారు. సుమారు 80% అర్డర్లు టైపు 2 మార్కెట్లు నుండి రావటం గమనార్హం.

భారతదేశంలో మీషో నెం.1 షాపింగ్ యాప్ అని data.ai వివరించింది. 2023వ సంవత్సరంలో సుమారు 14.5 కోట్ల మంది ఖాతాదారులు ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని రికార్డు నెలకొల్పింది. ఈ యాప్ ద్వారా ప్రతి విని యోగదారుడు తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేయుటకు దాదాపు 449 నిముషాలు వెచ్చించటం జరిగింది.

టైపు 2+ మార్కెట్ నందు ఇ-కామర్స్ సుస్థిరమైన ప్రగతిని సాధించటంతో మీషో భారతదేశపు షాపింగ్ కార్ట్ ను మరింత పటిష్టపరచినది. అందుకు నిదర్శనంగా సూరత్, గుజరాత్ లోని నగలపైన అభిమానంతో, మీషో వేదిక ద్వారా 20,000 పైగా అర్డర్లు అందించి, రియల్ బాజర్‌గా టైటిల్ గెలుచుకునేలా చేసారు. అలాగే ఇంటి అలంకరణ కోసం ఫర్నీచర్ & ఫిక్చుర్స్ వంటివి, తోరణాల నుండి దివ్వెల వరకు క్రిస్మస్ పవిత్ర దినోత్సవంనకు భాగల్పూర్, దిండిగల్, జోర్హట్ లలోనే దుకాణాలు అలంకరణ సామగ్రితో ప్రకాశించాయి. గృహ అలంకరణ సామగ్రికి 60% వృద్ధిని సాధించినది. సాంకేతికత పెరుగుదలతో స్మార్ట్ వాచీల వినియోగం పెరిగింది. సంప్రదాయ వాచ్‌ల నుంచి స్మార్ట్ వాచ్‌లకు మారుతున్నారు. ప్రతిరోజూ 25,000 పైగా స్మార్ట్ వాచ్‌లు కొనుగోలు చేయటం ఇందుకు నిదర్శనం.

ఫిట్ నెస్ పట్ల అవగాహన పెరిగి, ఖాతాదారులు డంబెల్స్, వ్యాయామా రింగులు, బాల్స్ మరియు యోగా మ్యాట్స్ వంటి ఫిట్ నెస్ పరికరాలు కొనుగోలు ద్వారా 55% గిరాకీ పెరిగింది. మనదేశంలో ప్రతి రోజు 39,000 బ్లూటూత్ హెడ్ ఫోన్లు, మూడు లక్షలకు పైగా కుర్తీలు, 21,000 బెడ్ షీట్లులు మీషో ద్వారా కొనుగోలు చేసారు. అలాగే వినియోగదారులలో స్వీయ రక్షణ పట్ల అవగాహన పెరగటంతో జుట్టు రాలుట నివారణకు అవసరమైన వాటికోసం 67 లక్షల మంది ఖాతాదారులు మీషో మార్కెట్ యాప్ ను ఉపయోగించుకున్నారు. తత్ ఫలితంగా బ్యూటీ & పర్సనల్ కేర్- వస్తువుల వృద్ధిలో 40% అభివృద్ధి సాధించినది. కొస్ (సహ) బనేగా కరోడ్ పతి 2023వ సంవత్సరంలో మీషో ద్వారా సుమారు 10,000 మంది విజేతలు కోటీశ్వరులు గాను మరియు 130000 మంది లక్షాధికారులు గాను మారారు. వీరిలో 60% మంది చిన్న పట్టణాల నుంచి వచ్చిన వారు కావటం విశేషం. GST యేతర విజేతలకు సైతం స్వాగతం పలికి రెండు నెలలు కాలంలో సుమారు 25000 మంది నాన్-GST వ్యాపారులను ఈ వేదిక పైకి తెచ్చినది. వారి యొక్క లక్షకు పైగా ఉత్పత్తులను జాబితాలో చేర్చి ఈ యాప్ వేదిక ద్వారా విక్రయాలు ఆరంభించినది.

ఒక ప్రత్యేక పద్ధతిలో కాఫీ తాగితే త్వరగా బరువు తగ్గుతారు

అధిక శరీర బరువు తగ్గడానికి, వ్యాయామం, ఆహారం మరియు అనేక ఇతర విషయాలను అనుసరిస్తూంటారు. అయితే చాలా సార్లు ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. దాంతో చాలామంది సహనం కోల్పోతారు. కాఫీ తాగడం వల్ల బరువు తగ్గడం సాధ్యమవుతుందని మీకు తెలుసా?

చాలా ఇళ్లలో రోజుకు ఒక కప్పు వేడి కాఫీతో ప్రారంభిస్తారు. ఉదయాన్నే కెఫీన్ మోతాదు బద్ధకాన్ని పారాగొట్టడానికి మరియు శరీరాన్ని ఉత్తేజపరిచేందుకు చాలా సహాయపడుతుంది. కొందరు పాలు మరియు పంచదారతో కాఫీ తాగితే, మరికొందరు చక్కెర లేని కాఫీని ఇష్టపడతారు. అయితే, బరువు తగ్గడానికి, రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన కాఫీలను చేర్చాలి. బరువు అదుపులో ఉండాలంటే ఎలాంటి కాఫీ తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.

దాల్చినచెక్కతో కాఫీ : దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కెఫీన్‌తో కలిపిన యాంటీఆక్సిడెంట్లు జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడాన్ని వేగవంతం చేయడంలో సహాయపడతాయి. ఒక కప్పు బ్లాక్ కాఫీలో టీస్పూన్ దాల్చినచెక్క మరియు తేనె కలిపి తీసుకుంటే ఈ ట్రిక్ పని చేస్తుంది చేస్తుంది.

నిమ్మకాయతో కాఫీ : ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసాన్ని జోడించడం వల్ల బరువు నియంత్రణలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈ మిశ్రమంలోని కెఫీన్, సిట్రిక్ యాసిడ్ మరియు విటమిన్ సి జీవక్రియను పెంచడానికి మరియు కొవ్వును కాల్చే హార్మోన్లను సక్రియం చేయడానికి సహాయపడతాయి.

ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసం మరియు కొద్దిగా దాల్చిన చెక్క పొడిని త్రాగాలి. ఈ పానీయం శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది మరియు త్వరగా బరువు తగ్గిస్తుంది. అంతేకాకుండా, విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ పానీయం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

బ్లాక్ కాఫీ : జీవక్రియ రేటును పెంచడంలో బ్లాక్ కాఫీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాఫీలో ఉండే కెఫీన్ ఎనర్జీ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాదు, కాఫీలోని క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వును కాల్చే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తుంది. బ్లాక్ కాఫీ ప్రభావాన్ని పెంచడానికి చిటికెడు జాజికాయ పొడిని జోడించవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

డార్క్ చాక్లెట్ కాఫీ : డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పదార్థాలు కాఫీతో కలిపి జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ కాఫీ తాగడం వల్ల చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది మరియు ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది.

ఈ ఆహారపదార్థాలు రక్తంలో కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి



తీవ్రమైన జీవనశైలి మరియు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల కొలెస్ట్రాల్ సమస్యలు ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కొలెస్ట్రాల్ తప్పనిసరిగా చెడ్డది కాదు. బదులుగా, కొలెస్ట్రాల్ శరీరంలో చాలా ముఖ్యమైన విధులను కలిగి ఉంటుంది. కణాల నిర్మాణంలో కొలెస్ట్రాల్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. నాడీ కణాలను రక్షించడానికి, విటమిన్లు మరియు హార్మోన్లను తయారు చేయడానికి కూడా పనిచేస్తుంది.

కొలెస్ట్రాల్ రెండు రకాలు - LDL మరియు HDL. LDL చెడు కొలెస్ట్రాల్, మరియు HDL మంచి కొలెస్ట్రాల్. రక్తంలో ఎల్‌డిఎల్ స్థాయి పెరిగినప్పుడు, శరీరంలో అన్ని సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉంటే స్ట్రోక్ మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి అనారోగ్యకరమైన ఆహారం ఖచ్చితంగా ఒక కారణం. ప్రతిరోజూ తప్పుడు ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ప్రాసెస్ చేసిన మాంసాలు: ప్రాసెస్ చేయబడిన మాంసం సాధారణంగా మాంసం యొక్క కొవ్వు భాగాన్ని మాత్రమే ఉపయోగిస్తుంది. ఇందులో కొలెస్ట్రాల్ మరియు సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా ఉన్నవారికి, అలాంటి ఆహారం వారి గుండెకు చాలా హానికరం.

కాల్చిన ఆహారం : కుకీలు మరియు బ్రెడ్ తినడానికి మంచివి అయినప్పటికీ, అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఈ ఆహారాలలో వెన్న మరియు చక్కెర చాలా ఉంటాయి, ఇది మన శరీరానికి ప్రయోజనం కలిగించదు, కానీ హాని చేస్తుంది. ముఖ్యంగా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు ఈ రకమైన ఆహారాన్ని అస్సలు తినకూడదు.

వేయించిన ఆహారం : డీప్ ఫ్రైడ్ ఫుడ్ మన ఆరోగ్యానికి ఖచ్చితంగా మంచిది కాదు. ఇలాంటి ఆహారాలు కొలెస్ట్రాలను పెంచుతాయి. ఇవి శరీరంలో క్యాలరీ స్థాయిని కూడా పెంచుతాయి.

ఫాస్ట్ ఫుడ్ : పరిశోధన ప్రకారం, ఫాస్ట్ ఫుడ్ గుండె జబ్బులు మరియు ఊబకాయంతో సహా అనేక దీర్ఘకాలిక పరిస్థితులకు కారణమవుతుంది. క్రమం తప్పకుండా ఫాస్ట్ ఫుడ్ తినేవారిలో కొలెస్ట్రాల్, శరీరంలో కొవ్వు మరియు మంట ఎక్కువగా ఉంటుంది.

డెజర్ట్ : ఐస్ క్రీం, కేకులు, పేస్ట్రీలలో కొలెస్ట్రాల్, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు మరియు చాలా కేలరీలు అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడంతోపాటు మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

బాదంతో ఎన్నో ప్రయోజనాలు, కొన్ని ప్రమాదాలు



బాదం పప్పుల వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. బాదం పప్పుల్లో శరీరానికి కావలసిన ఎన్నో ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కారణంగానే నిత్యం బాదం పప్పులను తినాలని, అప్పుడే ఆరోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే కొందరు మాత్రం బాదం పప్పులను తినకూడదు. తింటే ఆరోగ్య ప్రయోజనాలేమో కానీ సమస్యలు తీవ్రతరం అవుతాయి. ఇంతకీ ఎవరెవరు బాదం పప్పులను తీసుకోకుడదు?

కిడ్నీ స్టోన్స్: బాదం పప్పుల్లోని అక్సలేట్ అనే కెమికల్ కిడ్నీ రోగులకు మంచిది కాదు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు బాదం పప్పులను తింటే సమస్య తీవ్రతరం అవుతుంది.

ఎసిడిటీ: బాదం పప్పుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు నయం అవుతాయి. అయితే ఫైబర్ ఎక్కువగా ఉన్నందున బాదం పప్పులను మరీ అధికంగా తింటే సమస్యలు తగ్గకపోగా తీవ్రతరం అవుతాయి.

అధిక రక్తపోటు: రక్తపోటు సమస్యతో బాధపడేవారు బాదం పప్పులను అసలు తినకూడదు. రక్తపోటును నియంత్రించేందుకు మందులను తీసుకుంటున్నందునే బాదం పప్పులను తీసుకోకూడదు. ఆ మందులు వాడేవారు బాదం తింటే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి, ఇంకా బీపీ ఎలెవ్స్ పెరుగుతాయి.

బరువు తగ్గాలనుకునేవారు: బాదం పప్పులు అధిక మొత్తంలో క్యాలరీలు, కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కారణంగా బాదం తిన్నవారు బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు బాదం పప్పుకు దూరంగా ఉండాలి.

యూరిక్ యాసిడ్ పేషెంట్స్ ఇవి తింటే ఇక నొప్పులే ఉండవు

యూరిక్ యాసిడ్ నిరోధించే ఆకులు : యూరిక్ యాసిడ్ అంటే మరేదో కాదు మనిషి రక్తంలో నిల్వ ఉండే ఒక రకమైన మురికి పదార్థం పేరే ఈ యూరిక్ యాసిడ్. మన శరీరంలో ఉండే ప్యూరిన్ అనే ఒక రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు ఈ యూరిక్ యాసిడ్ శరీరంలో ఉత్పత్తి అవుతుంది. అలా ఉత్పత్తి అయిన యూరిక్ యాసిడ్ రక్తంలో అధికం అవడం వల్ల కీళ్లలో స్ఫటికాల రూపంలో పేరుకు పోతుంది. ఇది కీళ్ల నొప్పి, వాపు, మంట వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలతో బాధపడే వాళ ప్యూరిన్ అధిక మొత్తంలో ఉండే ఆహారానికి దూరంగా ఉండటంలో పాటుగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రించే ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అందు కోసం కొన్ని రకాల ఆకులు బాగా ఉపయోగపడతాయి. అవి ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం.

కొత్తిమీర ఆకులు : శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి కాకుండా నియంత్రించడంలో కొత్తిమీర ఆకులు ఎంతో సహాయపడతాయి. కొత్తిమీర ఆకులను మిక్సీలో గ్రైండింగ్ చేసుకుని నీటిలో కలిపి తాగితే ప్రయోజనం ఉంటుంది.

కరివేపాకు : కూరల్లో వేసుకునే కరివేపాకును చాలా మంది చాలా లైట్ తీసుకుంటూ ఉంటారు. కానీ ఆరోగ్యానికి అది ఎంతో మేలు చేస్తుంది అనే విషయం అందరికీ తెలియదు. రక్తంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గించడంలో కరివేపాకు కీలక పాత్ర పోషిస్తుంది. కరివేపాకు శరీరంలోని మలినాలను తొలగిస్తుంది. కరివేపాకు రసం తాగినా లేదా నీళ్లో మిశ్రమంలా చేసి తాగినా అది పనిచేస్తుంది.

తమలపాకులు : యూరిక్ యాసిడ్ నియంత్రించడంలో తమలపాకులది కూడా ముఖ్యమైన పాత్రే అనే విషయం మర్చిపోవద్దు. తమలపాకుల రసం మనిషి రక్తంలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను బయటకు పంపిస్తుంది. ఈ తమలపాకులను అలాగే నమిలి కూడా మింగవచ్చు.

మెంతి ఆకులు : మెంతి ఆకులను అలాగే నమిలి తింటే శరీరంలో యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది. మెంతి కూర ఆకులతో కూరగాయల తరహాలో కర్రీ చేసుకుని తినొచ్చు. లేదంటే, డిటాక్స్ వాటర్ లేదా డ్రింక్స్ రూపంలో తీసుకోవచ్చు.

తులసి ఆకులు : తులసి ఆకుల గొప్పదనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అందుకే ఆయుర్వేదంలో తులసి ఆకులు గురించి ఎంతో గొప్పగా ప్రస్తావించారు. తులసి ఆకులు నమిలే అలవాటు ఉన్న వారికి యూరిక్ యాసిడ్ సమస్య అసలు ఉండనే ఉండదట. అంతే కాదు తులసి ఆకులను తినడం వల్ల అధిక బరువు తగ్గడంతో పాటు మెదడు కూడా ఎంతో చురుకుగా పనిచేస్తుంది.

చింతయేల దండగ .. వేప ఉందిగా అండగా

చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణంగా వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి.

మధుమేహం నివారణా వేప ఆకు: వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంలోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది.

ఉదర సమస్యల నివారణ: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది.

మొటిమల సమస్యకు వేప: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది.

వైరల్ ఫీవర్ నివారణ కోసం వేప ఆకులు: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయ పడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి.

శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం: వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఉపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

ప్రతి రోజూ ఉదయాన్నే ఈ నీటిని తాగండి

ఇటీవలి కాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వీలైతే వాకింగ్, జిమ్, యోగా చేస్తున్నారు. ఒక వేళ సమయం లేకపోతే తినే ఆహారాలనే ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే చాలా మంది ఉదయాన్నే నీళ్లు తాగడం, అల్పాహారంగా మంచి ఫ్రూట్స్ తీసుకోవడం చేస్తుంటారు. దీనికారణంగా వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వాస్తవానికి నేటి ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది ప్రజలు ఇంట్ భోజనానికి దూరం అవుతున్నారు. బయట ఆహారం ఎక్కువగా తీసుకుంటున్నారు. అంటే ప్రాసెస్‌డ్ ఫుడ్, జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ అధికంగా తింటున్నారు. ఫలితంగా స్థూలకాయం, అధిక బరువు, మధుమేహం వంటి ఇతర సమస్యల బారిన పడుతున్నారు. చెడు జీవనశైలి కారణంగా శరీరంలో వ్యర్థ పదార్థాలు భారీగా పెరుకుపోవడంతో వ్యాధుల నిలయంగా మారుతున్నారు. మరి శరీరంలో ఈ వ్యర్థ పదార్థాలను బయటపంపించే డ్రింక్ గురించి ఇవాళ మనం తెలుసుకుందాం.

ఒక గ్లాస్ గోరువెచ్చని నీటితో రోజును ప్రారంభించాలని ఆయుర్వేదం సూచిస్తుంది. అయితే, ఈ నీళ్లలోనూ వామును కలిపి తాగితే మరింత ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. క్రమరహిత పీరియడ్స్‌తో ఇబ్బంది పడేవారు వాముని మరిగించిన నీటిని ప్రతి రోజూ ఉదయం తాగడం వలన రుతుక్రమం సక్రమంగా జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు.

క్రమం తప్పకుండా వాముని తిన్నా, వాము నీటిని తాగినా అనేక వ్యాధుల నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు గురికాకుండా ఉండొచ్చని చెబుతున్నారు నిపుణులు. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. గ్యాస్, గుండెల్లో మంట, హార్మోన్ల సమస్యతో బాధపడేవారు కూడా ఈ వాము మరిగించిన నీటిని రోజూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

అధిక బరువు సమస్యతో బాధపడేవారికి స్థూలకాయాన్ని నివారించడంలో వాము నీరు అద్భుతంగా పని చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. ఒత్తిడి, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ సహా అనేక వ్యాధులు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. శరీరంలో అదనపు కొవ్వును కూడా కరిగిస్తుంది. ఇక జలుబు, జ్వరం సమస్య నుంచి కూడా

ఇది ఉపశమనం కలిగిస్తుంది. నీటిలో ఒక టీస్పూన్ వామును వేసి మరిగించి ఆ నీటిని తాగితే దగ్గు సమస్య కూడా క్రమంగా తగ్గిపోతుంది.

వాములో థైమోల్, కార్వాక్రోల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఈ రెండు పదార్థాలు బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి సూక్ష్మజీవులపై పోరాడుతాయి. ఇక ఈ సీజన్‌లో వామును మరిగించిన నీటిని రోజూ ఉదయం తాగడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నికంటే ముఖ్యంగా శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలను బయటకు పంపించేస్తుంది ఈ వాము నీరు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

తలనొప్పి వస్తే వెంటనే ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా?

నేటి కాలంలో చాలా మంది ప్రతి సమస్యకు మెడిసిన్స్ వాడుతుంటారు. కొంచె సమస్య వస్తే చాలు వెంటనే మెడిసిన్స్ వేసుకుంటారు. ఈ ట్రెండ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్నపాటి సమస్య వచ్చినా మందులు వాడుతున్నారు. ఇలాంటి వాటిలో తలనొప్పి ఒకటని చెప్పొచ్చు. తలనొప్పి విషయంలో ఈ పరిస్థితి అధికంగా ఉంటుంది. చాలా మంది తలనొప్పి రాగానే వెంటనే మందులు వేసుకుంటారు. కొందరైతే నిత్యం తమ వెంటే మెడిసిన్స్ ఉంచుకుంటారు. కాస్త నొప్పి రాగానే వెంటనే ఆ ట్యాబ్లెట్ తీసి వేసుకుంటారు. కానీ తలనొప్పి సమస్య తరచుగా వచ్చి ఔషధం సహాయంతో నియంత్రణ చేసుకుంటే చెడు ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం మెడిసిన్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా నష్టం వాటిల్లుతుంది. ఇది శరీరంలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ నుండి కిడ్నీ వరకు సమస్యలను కలిగిస్తుంది. నిరంతరం మందులు వాడడం వల్ల తలలో ఏదైనా తీవ్రమైన సమస్య ఉంటే కూడా సకాలంలో గుర్తించడం సాధ్యం అవదు.

ఆరోగ్య నిపుణుల ప్రకారం తలనొప్పికి 100 కంటే ఎక్కువ కారణాలు ఉన్నాయని చెబుతారు. మెదడులో అనేక రకాల తీవ్రమైన వ్యాధుల కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఎవరికైనా తలనొప్పి ఇలాగే కొనసాగితే అది బ్రెయిన్ ట్యూమర్, ఇతర సమస్యల లక్షణం కూడా కావొచ్చు. అలాంటి పరిస్థితిలో ఔషధాలను తీసుకోకుండా ఉండాలి. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

అనారోగ్యం తెలియదు: మందులు అధికంగా వినియోగించడం వలన తలలో ఏ సమస్య ఉందో తెలియదు. మెదడులో ఏదైనా తీవ్రమైన వ్యాధి ఉంటే అది చివరి దశకు చేరుకుంటుంది. ఇది వ్యాధి చికిత్సను కూడా కష్టం చేస్తుంది. అలాంటి పరిస్థితిని నివారించడానికి తలనొప్పి సమస్యను తేలికగా తీసుకోకుండా, సొంతంగా మందులు తీసుకోకుండా ఉండటం చాలా ముఖ్యం.

మెదడు కణితి కూడా కారణం కావచ్చు : తలనొప్పి సమస్య బ్రెయిన్ ట్యూమర్ లక్షణంగా కూడా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెదడు కణితిలో, మెదడు చుట్టూ ఉన్న కణాలు అసాధారణ రీతిలో వ్యాప్తి చెందుతాయి. కణితి మెదడు కణజాలం చుట్టూ కూడా సంభవిస్తుంది. బ్రెయిన్ ట్యూమర్



పెరుగుతూనే ఉంటే, సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారి తీస్తుంది. అలాంటి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయవద్దు. మీకు తరచూ తలనొప్పి వస్తూంటే, వైద్యుడిని సంప్రదించాలి. వైద్యులు పరీక్షలు చేసి, అవసరమైన చికిత్స అందిస్తారు.

తమ సమస్యలు పరిష్కరించాలంటూ మానవహారం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పదవ రోజు మండలం లైన్ కొత్తూరు ఐసిడిఎస్ కార్యాలయం జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారం, ధర్నాలో పాల్గొన్న సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యుయిటి అమలు కోసం, పిల్లలు, గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత 10 రోజులుగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మినీలు నిరవధిక సమ్మె చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని, ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు పెంచాలని, అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం చేయలేదు అన్నారు. శాంతియుతంగా దళవారీ అందోళన చేసినా ప్రభుత్వ స్పందించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసే సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే. సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులకు దిగి, అంగన్వాడీ సెంటర్ తాళాలు బలవంతంగా పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకనైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వం ముందుకు రావాలనీ, సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు శశికళ, రత్నం జయలక్ష్మి, ఎల్. రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో చలి పులికి వణుకుతున్న ప్రజలు.. పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. బుధవారం రాత్రి రాష్ట్రంలో 19 జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో 10 నుంచి 15 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో అత్యల్పంగా 6.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్‌లోని జైనథ్‌లో 7.5 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. హైదరాబాద్‌లో 10.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే చలి తీవ్రత అధికంగా ఉంది. ఇక్కడి అన్ని జిల్లాల్లో అల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే మూడు రోజుల్లో చలి తీవ్రత ఉంటుందనీ, ఉష్ణోగ్రతలు కాస్తంత తగ్గే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ రిపోర్టులో తేలింది. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉండని వాతావరణ శాఖ స్పష్టించింది. ఈ కాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో పిల్లలు, వృద్ధులు, గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

అంగన్వాడీ అక్క, చెల్లెమ్మల డిమాండ్లను పరిష్కరిస్తాం-తక్షణమే విధుల్లో చేరాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని అంగన్వాడీ అక్క, చెల్లెమ్మల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మూడు నెలల సమయంలో అన్నింటికీ పరిష్కారం చూపిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల మంత్రుల బృందం, అధికారులతో జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అన్ని అంశాలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని, అక్కడ నుంచి స్పందన వచ్చిన వెంటనే అధ్యయనం చేసి అక్క, చెల్లెమ్మలు కోరిన మాదిరిగానే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గత కొన్ని రోజుల నుంచి అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెపై స్పందిస్తూ విశాఖపట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సూచించిన పలు అంశాలను వివరించారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తేదీ. 15.12.2023న మంత్రుల బృందంతో సహా వివిధ స్థాయిల్లోని యూనియన్ల ప్రతినిధులతో ప్రభుత్వం అనేక చర్చలు జరిపిందని, ఈ కింద పేర్కొన్న డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పరిగణించిందని వెల్లడించారు.

1. సేవా ముగింపునకు ఇచ్చే ప్రయోజన మొత్తాన్ని రూ.50,000 నుంచి 1,00,000 వరకు అంగన్వాడీ కార్యకర్తకు, అంగన్వాడీ హెల్పర్‌కు రూ.20 వేల నుంచి 40 వేల వరకు పెంచడం.

2. అంగన్వాడీ సహాయకులను వర్కర్లుగా పదోన్నతి కల్పించుటకు ప్రస్తుతం ఉన్న 45 సం॥ల వయస్సును 50 సంవత్సరాలకు పెంచడం.

3. భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పదవీ విరమణ వయస్సును 60-62 సంవత్సరాలకు పెంచడం.

4. సీడీపీవో స్థాయి గల ప్రాజెక్ట్ స్థాయి అధికారి వద్ద జరిగిన సమావేశాలకు టీఏ, డీఏ బిల్లులను అందించడం.

5. మినీ అంగన్వాడీ కేంద్రాలను (6837) ప్రధాన కేంద్రాలుగా మార్చడానికి తగిన అంశాలను పరిశీలించడం.

6. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు రిటైర్మెంట్ వయసు పెంచేందుకు పరిశీలన. మెడికల్ లీవ్

మంజూరుకు అధ్యయనం.

"అంగన్వాడీ వర్కరు, సహాయకులకు గౌరవ వేతనం పెంపుదల డిమాండ్లపై, ప్రభుత్వం అంగన్వాడీ వర్కరుకు రూ.11,500, హెల్పర్కు రూ.7,000 వరకు 01.07.2019 నుంచి పెంచాం. ప్రభుత్వం 2014 వరకు అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనంగా రూ.4,200/- అందించింది. తదనంతరం అది 2016 సంవత్సరంలో రూ.7,000/- కి పెంచడమైనది. 2018లో అదే మొత్తాన్ని రూ.10,500/- కి పెరిగింది. సగటున ప్రభుత్వం 2019 వరకు నెలకు రూ.6.590/-, హెల్పర్, మినీ అంగన్వాడీ వర్కరు కోసం రూ.3.900/- గౌరవ వేతనం అందిస్తోంది. అయితే, 2019 నుంచి ప్రభుత్వం వర్కరుకి నెలకు రూ.11,500/-, హెల్పరుకు రూ.7,000/- లకు పెంచిన గౌరవ వేతనాన్ని చెల్లిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కరు, హెల్పర్లకు గౌరవ వేతనంలో 76%ని తన రాష్ట్ర ఖజానా నుంచి అందజేస్తుంది. అంగన్వాడీ వర్కర్లకు అత్యధిక గౌరవ వేతనం చెల్లించే టాప్ 6 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా, అంగన్వాడీ హెల్పర్లకు అత్యధికంగా గౌరవ వేతనం చెల్లించే రాష్ట్రంగా 4వ స్థానంలో నిలిచింది" అని మంత్రి బొత్స పేర్కొన్నారు.

"అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీని అందించే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015 నుంచి వర్కర్కు రూ.50,000, హెల్పర్కు రూ.20,000 సర్వీస్ ముగింపు ప్రయోజనాన్ని అందిస్తోంది. అంగన్వాడీ కార్యకర్తలకు సేవా ముగింపు ప్రయోజనాన్ని రూ.1,00,000/-లకు, హెల్పర్లకు రూ.40,000/-లకు పెంచాలని ప్రభుత్వం పరిశీలనలో నిర్ణయించింది. ప్రభుత్వం 2019 నుంచి అనేక సంక్షేమ చర్యలు చేపట్టింది. ప్రాస్పాహకాలను అందించింది" అని మంత్రి వివరించారు.

సంక్షేమం రూపంలో రూ.కోట్ల సాయం

మంత్రి మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా జగనన్న విద్యా దీవెన, ఆసరా, రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, ఆరోగ్యశ్రీ మొదలైన పథకాల ద్వారా అంగన్వాడీ వర్కర్ల కుటుంబాలకు రూ.655 కోట్ల మేర, హెల్పర్ల కుటుంబాలకు రూ. 758 కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. వర్యవేక్షణను సులభతరం చేయడానికి గాను రూ.85.47 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లు అందించామని, సంవత్సరానికి రూ.12 కోట్లకు అవసరమైన 4జీబీ, 2జీబీ ఇంటర్నెట్ ఛార్జీలను ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. మూడు సంవత్సరాల విరామం తర్వాత రూ.16 కోట్ల వ్యయంతో యూనిఫాం అందించామని పేర్కొన్నారు. అంగన్వాడీల కష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం 2020 నుంచి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ, ఆగస్టు 2023 నుంచి టేక్ హోమ్ రేషన్ కిట్లు గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పంపిణీ చేస్తున్నామన్నారు. దీని వలన 03-06 సంవత్సరాల మధ్య పిల్లలకు మాత్రమే వంట చేయడం పరిమితం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పనితీరును ప్రోత్సహించడానికి ఇప్పటి వరకు రూ.27.80 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. 9 సంవత్సరాల విరామం తర్వాత అర్హత కలిగిన వర్కరుని పదోన్నతి ద్వారా గ్రేడ్.2 సూపర్వైజర్ పోస్టులలో నియమించామని తెలిపారు. ఇప్పటి వరకు 560 మంది వర్కర్లు ప్రయోజనం పొందారన్నారు.

వీటితో పాటు చర్చల్లో వచ్చిన అన్ని అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, అక్క, చెల్లెమ్మలు వెంటనే విధుల్లో చేరి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులకు గురవ్వకుండా వారి సేవలను అందించాలని, ఎవరి మాయలోనూ, ఉచ్చులోనూ పడొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సీడాప్‌తో 46వేల మందికి ఉపాధి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 46 వేల మంది నిరుద్యోగ యువతకు సీడాప్ ద్వారా ఉపాధి లభించిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్), డిడియు-జికై (దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన), సాగరమాల, ఉన్నతి ద్వారా శిక్షణ పొంది, బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం పుడా చిల్డ్రన్ ఎరినాలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, సీడాప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్ రెడ్డి, సిఇఓ ఎం.కె.వి.శ్రీనివాసులు, ఏ.పి.ఎస్.ఎస్.డి.సి చైర్మన్ పి.అజయ్ రెడ్డి, బెలికం సెక్టర్ స్కిల్ కౌన్సిల్ సిఇఓ అరవింద్ బాలి, శ్రీకాకుళం, విశాఖపట్నం డి.ఆర్.డి.ఎ., పి.డీలు డా.డి.వి. విద్యాసాగర్, ఎం.ఎస్. శోభారాణిలతో కలిసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశంలో చాలా రాష్ట్రాలు ఉన్నప్పటికీ నైపుణ్యా భివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంలో సీడాప్ దేశంలోనే మనరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, శిక్షణ నివ్వడంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో నిలవడం హర్షణీయమని అన్నారు. మన రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాల విద్యార్థులలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం చితపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసిన సంగతిని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఎవరూ ఆలోచించని విధంగా దూరదృష్టితో ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని, ఆయన ఆలోచనలకు తగిన విధంగా శిక్షణ పొందిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సీడాప్ ద్వారా 46 వేల మందికి ఉపాధి లభించడమంటే 46వేల కుటుంబాలకు ఆర్థిక ఆసరా అని, శిక్షణ పొందిన విద్యార్థులు గుర్తించాలని అన్నారు. దీన్ని ప్రోత్సహించిన ముఖ్యమంత్రి, విద్యార్థుల్లో మరింత నైపుణ్యతను పెంపొందించడానికి 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ యాప్ తో ట్యాబులను పంపిణీచేయడం అభినందనీయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిలషించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పి.అజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో విద్య, నైపుణ్యం, ఉపాధి తప్పనిసరి అని, విద్యను పూర్తి చేసి నైపుణ్యం కొరకు వచ్చిన వారికి ఇక్కడ శిక్షణను ఇచ్చి, ఉపాధి కల్పించే బాధ్యత ఈ సంస్థ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసి, ఉపాధి పొందిన వారందరూ మరి కొందరికి స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు.

సీడాప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన వారు తమ గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు తెలియజేయాలని అన్నారు. తద్వారా వారి కుటుంబాలకు ఆసరా కాగలదని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సీడాప్ దేశంలోనే 1,3 స్థానాల్లో నిలవడం గర్వకారణమని అన్నారు. అన్ని కోణాల్లో సీడాప్ తొలి స్థానం రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య వ్యవస్థలో సమూల మార్పులు చేసి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సీడాప్ సి.ఇ.ఓ ఎం.కె.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సహంతో సీడాప్, డిడియు-జికై, సాగరమాల, ఉన్నతి సంస్థల ద్వారా ఈ బడేళ్లలో 47వేల మందికి శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. వారంతా బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందారని, వారి స్పందనను శిక్షణ పొందనున్న విద్యార్థులకు తెలియ జేసే కార్యక్రమం ఈ అల్యూమ్ని మీట్ 2023 అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బెలికం సెక్టర్ స్కిల్ కౌన్సిల్ సి.ఇ.ఓ అరవింద్ బాలి, శ్రీధర్ రెడ్డి, డా. ఎ.చిరంజీవి, వివిధ సంస్థల హెచ్.ఆర్ లు మహ్మద్ అజారుద్దీన్, అప్పల రాజు, కరుణాకర్, అప్పారావు, సీడాప్ పూర్వపు విద్యార్థులు, శిక్షణ పొందుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు 26 వరకు రిజిష్ట్రేషన్లు

నేటినుంచి జట్ల కూర్పు - జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విజయనగరం: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలకు రిజిష్ట్రేషన్లు చేసుకొనేందుకు ఈ నెల 26వ తేదీ వరకు అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. క్రీడాపోటీల సన్నద్ధతపై వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, సిఇటిలు, ఎంపిఓలు, మండల, నియోజకవర్గ సమన్వయకర్తలతో శుక్రవారం జాయింట్ కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సన్నద్ధతను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో క్రీడా పోటీలకు మొత్తం 626 గ్రామ, వార్డ సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు సుమారు లక్షా, 13 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. కొన్ని మండలాల్లో రిజిష్ట్రేషన్ల సంఖ్య తక్కువగా ఉందని, దానిని పెంచాలని కోరారు. ఆసక్తి ఉన్నవారికి ఈనెల 26 వరకు అవకాశం ఇవ్వాలని సూచించారు. మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఇప్పటికే రిజిష్ట్రేషన్లు చేసుకున్న క్రీడాకారుల చేత శనివారం నాడు జట్లను రూపొం దించాలని ఆదేశించారు. దీనికోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ప్రతీఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని, రిజిష్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 24వ తేదీ నుంచి మ్యాచ్ షెడ్యూల్‌లను రూపొందించి, జాబితాలను ప్రదర్శించాలన్నారు.

24,25 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి క్రీడల్లో పాల్గొనేవారికి, ప్రేక్షకులకు తెలియజేయాలని ఆదేశించారు. పోటీలకు పెద్ద ఎత్తున రప్పించేందుకు, వారిని సన్నద్ధం చేసేందుకు 2కె రన్, యోగా పోటీలను నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేసి, మండల స్థాయి పోటీలకు పంపించాలన్నారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొనే జట్లకు టీ షర్టులు, టోపీలను ఇస్తామని చెప్పారు. క్రీడా మైదానాలవద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 23వ తేదీన ప్రతీ మండలంలో ఎంపిడిఓలు, ప్రత్యేకాధికారులు సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్రీడాపోటీలను ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలని, స్పూర్తి అండాసిడర్లచేత పోటీలను ప్రారంభించాలని జోయాలని సూచించారు. ఈ నెల 26 నుంచి జనవరి 9 వరకు గ్రామ స్థాయిలో, 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయని జెసి తెలిపారు.

నర్సిపురం ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీని నేడు రాష్ట్ర సీఎం జగన్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, పార్వతీపురం నియోజకవర్గం స్థాయిలో పార్వతీపురం మండలం, నర్సిపురం గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా ప్రారంభం చేసి 60 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. వరుసగా రెండో ఏడాది కూడా విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్ లను అందజేస్తోంది అని, అంతర్జాతీయ వేదికలపై ఏపీ విద్యార్థులు ప్రతిభ కనబర్చాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ ఏడాది రూ.620 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు 4,34,185 ట్యాబ్‌లను అందించనున్నట్లు తెలిపారు. ఈ ట్యాబ్ లలో రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్ ను ప్రీలోడెడ్ గా ఇస్తున్నామని, ట్యాబ్ ధర రూ.17,500 తో కలిపి ప్రతీ విద్యార్థికీ రూ.33 వేల మేర లబ్ధి కలుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. తాజాగా అందజేస్తున్న ట్యాబ్‌లలో కలిపి రెండేళ్లలో 9,52,925 ట్యాబ్‌లు ప్రభుత్వం (విద్యార్థులు, టీచర్లకు కలిపి) పంపిణీ చేసింది అని ఎమ్మెల్యే వెల్లడించడం జరిగింది. వీటి విలువ రూ.1,305.74 కోట్లు అని ఎమ్మెల్యే చెప్పారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లలో ఇంటర్మీడియెట్ కంటెంట్‌ను కూడా అప్‌లోడ్ చేసేలా మార్పులు చేశామన్నారు. ఇందుకోసం ట్యాబ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని 256 జీబీకి పెంచినట్లు తెలిపారు. ఈ ట్యాబ్ లను దుర్వినియోగం చేయకుండా ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను ఇన్ బిల్డ్ గా పొందుపరిచామని, ప్రత్యేకంగా మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థుల యాక్టివిటీస్ ను నిమా పెడుతున్నామని జిల్లా విద్య శాఖ అధికారి ప్రేమ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్రామ సర్పంచ్ సిహెచ్.బంగారమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి.గురు రాజు, జిల్లా విద్య శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వేడుకగా క్రిస్మస్ హై టి

విజయనగరం: జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు కలెక్టరేట్ ఆడిటోరియంలో వేడుకగా జరిగాయి. ఈ హై టి కార్యక్రమానికి పలువురు అధికారులు, క్రైస్తవ ప్రముఖులు హాజరయ్యారు. బైబిల్ వ్యాఖ్య పఠనంతో, ప్రార్థనలతో, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు, ప్రధానమంత్రి 15 పాయింట్స్ ప్రోగ్రామ్ సభ్యులు డాక్టర్ పి.ప్రేమానందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత మాట్లాడుతూ, క్రీస్తు పుట్టుక చరిత్రే ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. క్రీస్తు మార్గం చాలా గొప్పదని, అది అందరికీ మార్గదర్శకం అని అన్నారు. జీవితానికి మార్గాన్ని, శాంతిని క్రీస్తు మనకు అందిస్తారని చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించే మార్గాన్ని బైబిల్ మనకు చూపిస్తుందని అన్నారు.

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మైనారిటీ విద్యార్థులు 365 మందికి ఎం.టి.ఎఫ్ కింద రూ.34.75 లక్షలు, 376 మందికి ఆర్.టి ఎఫ్ కింద రూ.65.60 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో 142 మంది ఫాస్టర్లకు నెలకు రూ 5 వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తున్నట్లు చెప్పారు.

ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఉదయ్ చంద్ర బెహ్రా క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో బిషప్ ఎం. పాల్సన్, రెవరెండ్ ఎస్.మధు, రెవరెండ్ జయ ప్రకాష్, రెవరెండ్ యాబోజు, రెవరెండ్ ఎలిషా, వి. సత్య రాజు, ఎల్.మధుసూదన రావు, జాన్సన్, కె.థామస్ పాల్, రమేష్, సుధాకర రావు, గోక రమేష్, ముస్లిం మత పెద్ద మునీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి వేడుక జరిపారు. ఈ సందర్భంగా ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

హెచ్ 1బీ వీసా రెన్యువల్ ప్రోగ్రాం షురూ

అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న కీలక ప్రకటన వచ్చేసింది. అగ్రరాజ్యం అమెరికా జారీ చేసే హెచ్1బీ వీసా రెన్యువల్ విధానాన్ని మరింత సరళీకరణ చేసేందుకు వీలుగా కొత్త విధానాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఒక పైలెట్ ప్రాజెక్టును బైడెన్ సర్కారు ఇటీవల ఒకే చెప్పటం తెలిసిందే. దీనికి సంబంధించిన విధివిధానాల్ని తాజాగా వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి 29 నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రోగ్రాంకు సంబంధించిన పలు అంశాలు వెల్లడయ్యాయి.

ఇందులో ముఖ్యమైనది సరళీకరించిన కొత్త విధానంలో మొదట 20వేల వీసాల రెన్యువల్ను చేపడతారు. తొలి దశలో రెన్యువల్సు భారతీయులు, కెనడియన్లకు మాత్రమే కల్పించనున్నారు. ఈ విషయాన్ని తాజాగా విడుదల చేసిన నోటీసుల్లో యూఎస్ ఫెడరల్ రిజిస్ట్రీ తెలియజేసింది. పైలెట్ ప్రోగ్రాంలో భాగంగా 2024 జనవరి 29 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు హెచ్ 1బీ వీసాదారులు తమ వీసాల్ని అమెరికాలోనే రెన్యువల్ చేసుకోవచ్చు.

దీని కోసం ప్రతి వారం నాలుగు వేలు చొప్పున అప్లికేషన్ స్లాట్సు అందుబాటులోకి తీసుకు రానున్నారు. ఈ నాలుగు వేలలో రెండు వేలు భారతీయులకు, మరోరెండు వేలు కెనడియన్లకు కేటాయిస్తారు. జనవరి 29, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 12, ఫిబ్రవరి 19, ఫిబ్రవరి 26 తేదీల్లో ఈ స్లాట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీసా రెన్యువల్ కోసం పత్రాల సమర్పణకు 2024 ఏప్రిల్ 15 వరకు డెడ్ లైన్ ఇవ్వనున్నారు.

దరఖాస్తులు చేసుకోవాలని భావించే వారు https://travel.state.gov/content/travel/en/us-visas/employment/domestic-renewal.html వెబ్ సైట్ కు వెళ్లి తమ అప్లికేషన్లను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. రెన్యువల్ కోసం 205 యూఎస్ డాలర్లను చెల్లించాలి. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ.17వేలవరకు ఉంటుంది. ఒకవేళ వీసా రిజెక్ట్ అయితే, దీన్ని తిరిగి ఇవ్వరు. అప్లికేషన్లు ఇచ్చే వారు గతంలో వీసా అప్లికేషన్ సమయంలో 10 వేల ముద్రలు ఇచ్చిన వారు.. వ్యక్తిగత ఇంటర్వ్యూ మినహాయింపుకోసం అర్హులై ఉన్న వారే ఉండాలి.

మల్లన్న భక్తులకు అలర్ట్ : వరుస సెలవులతో సామూహిక గర్భాలయ అభిషేకాల నిలుపుదల

ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన ఈ క్షేత్రంలో కొలువైన మల్లన్న భ్రమరాంబలను దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ వ్యాప్తంగా భక్తులు పోటెత్తుతారు. అయితే క్రిస్మస్ సందర్భంగా స్కూల్స్, ఉద్యోగస్తులకు వరుసగా సెలవులు రావడంతో సామూహిక, గర్భాలయం అభిషేకాలు నిలుపుదల చేస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు.

సంధ్యాల జిల్లా శ్రీశైలం ఆలయంలో రేపటి నుండి 25వ తేదీ వరకు గర్భాలయం, సామూహిక అభిషేకాలు నిలుపుదల చేస్తున్నట్లు దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా 23న వైకుంఠ ఏకాదశి, 24న అదివారం, 25 సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైల క్షేత్రానికి తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులందరికీ శ్రీ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగించేలా మూడు రోజుల పాటు గర్భాలయం, సామూహిక అభిషేకం నిలుపుదల చేశారు ఆలయ అధికారులు.

ఈ మూడు రోజుల పాటు రోజుకు నాలుగు విడుతలుగా మల్లన్న స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించనున్నామని చెప్పారు. దీంతో గర్భాలయ, సామూహిక ఆర్జిత అభిషేకాలతో పాటు శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామివారి అభిషేకం కూడా పూర్తిగా నిలుపుదల చేశామని ఆలయ ఈవో పెద్దిరాజు తెలియజేసారు. ఆ మూడు రోజుల్లో నాలుగు విడతలుగా స్వామి వారి స్పర్శ దర్శనానికి భక్తులను అనుమతిస్తామన్నారు. భక్తులు స్పర్శ దర్శనానికి ఆన్లైన్ టికెట్లను అందుబాటులో ఉంచమన్నారు. మల్లన్న భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి దేవస్థానానికి సహకరించాలని ఆలయ ఈవో డి. పెద్దిరాజు కోరారు.

కుక్కల దాడి నుంచి కాపాడాలంటూ బెల్టుతో కొట్టుకుని వినూత్న నిరసన

మనుషుల జనాభాతో కుక్కలు పోటీ పడుతున్నాయా? అంటే అదే నిజమనిపిస్తోంది. ఇవాళ ఎక్కడ చూసినా వీధుల్లో వందల సంఖ్యలో కుక్కలు కనిపిస్తున్నాయి. అంటే దేశంలో మనుషుల జనాభాతో పాటు కుక్కల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. కుక్కల దాడితో రోడ్డు మీదకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. చిన్నా, పెద్దా, తేడా లేకుండా అందరిపై రోజూ ఏదో ఒకచోట కుక్కలు దాడి చేస్తూనే ఉన్నాయి.

తాజాగా అనంతపురం పట్టణంలో ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో కుక్కలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ యువకుడు మున్సిపల్ అధికారులకు కుక్కలు బెడద నుంచి కాపాడాలని అనేక మార్లు విన్నవించి చేశాడు. అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో వినూత్న నిరసనకు దిగాడు. "కుక్క కాటుకు బెల్టు దెబ్బలు" అంటూ మున్సిపల్ కార్యాలయం ముందు భాషా అనే యువకుడు వినూత్న నిరసన చేపట్టాడు. ఒంటిపై చొక్కా తీసేసి కుక్కల బారి నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ బెల్టుతో తనకు తాను కొట్టుకున్నాడు.

వీధుల్లో పెరుగుతన్న కుక్కల బారి నుంచి రక్షించాలంటూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో రోడ్డెక్కాడు బాషా. మూడు నెలలుగా అధికారులకు చెప్పినా పట్టించుకోక పోవడంతో కుక్కల దాడిలో గాయపడిన బాధితులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ముందు ఒళ్ళు పుండు అయ్యేటట్టు బెల్టుతో కొట్టుకున్నాడు బాషా. కుక్క కాటుతో ఎవరైనా మరణిస్తే 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, కుక్కల బారి నుంచి నగర ప్రజలను కాపాడాలని లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతానని బాషా హెచ్చరిస్తున్నాడు.

కుంచావారి గౌరీపరమేశ్వరుల నూతన రథాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి దాడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన కుంచావారి శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది గౌరీపరమేశ్వరుల నూతన ఊరేగింపు రథాన్ని తయారు చేయించారు. ఈ మేరకు నూతన రథాన్ని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు చేతుల మీదుగా శుక్రవారం ఉదయం ప్రారంభించారు. నూతన రథాన్ని ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ కనకదుర్గ ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు దంపతులు సుమారు 10 లక్షల రూపాయల ఆర్థిక సహకారంతో తయారు చేయించి ఆలయ నిర్వహకులకు విరాళంగా అందజేశారు.

శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ ప్రోత్సాహంతో నూతన ఊరేగింపు రథం తయారు చేయించారు. ఈ రథాన్ని దాడి వీరభద్రరావు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అప్పగించారు. ముందుగా శ్రీ గౌరీ పరమేశ్వరులను దాడి వీరభద్రరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వీరభద్ర రావును ఘనంగా సత్కరించి గౌరీ పరమేశ్వరుల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం.వీరభద్రరావు(అబ్బులు), గౌరవ అధ్యక్షులు పాంద్రంగి సత్యారావు, కోరుకొండ కాళి, కోటిపల్లి బేజిబాబు, సిలపరశెట్టి బాబీ, కోరుకొండ సాంబశివరావు, పాలూరి శ్రీనివాసరావు, కొమ్మోజి రామకృష్ణ (బిఎన్ఎన్ఎల్), బొండు జాడేష్, అదేపల్లి పోతురాజు, కుంచా దివాకర్, కుంచా సందీప్, కుంచా వారి కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక రింగ్ రోడ్‌లో ఉన్న వైకాపా పార్టీ కార్యాలయంలో అనకాపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి అభిమానులు పార్టీ నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఎన్టీఆర్ వైద్యాలయం వైద్యులు కనకదుర్గ సుష్మ సంధ్య వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేనధారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ బెండా జగన్ అండతో ప్రజలు అన్ని విధాల సంతోషంగా ఉన్నారన్నారు. ఇందుకు కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలితమే అన్నారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ను అండగా ప్రజలంతా నిలవాలని ఆయన కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ వృద్ధులకు పెన్షన్ మొదలు పిల్లల భవిష్యత్తు కోసం అమ్మ ఒడి వంటి అనేక పథకాలు అమలు చేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు. పార్టీ గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె విష్ణుమూర్తి మాట్లాడుతూ పేదలు ఆరోగ్యమే ప్రధానమని తలచి ఆరోగ్యశ్రీ పథకాన్ని 25 లక్షలకు పెంచారని ఇది ఎంతో అభినందనీయమన్నారు. పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ రామ్మూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ, దాడి నారాయణరావు, పలకా సత్యనారాయణ, వేగి త్రివాధ, మంసాల రమణారావు, పలకా రవి, జాజుల రమేష్, మహిళా నాయకులు రత్నకుమారి శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కాత్తి కార్డులను పంపిణీ చేసిన ఎంపీపీ సూరిబాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తగరంపూడి గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నూతన కార్డులను పంపిణీ చేశారు. గతంలో ఐదు లక్షల ఉండేదాన్ని 25 లక్షలు చేసి కొత్తగా ఆరోగ్య కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ అయిత ఆనంద రాము, సర్పంచ్ యాదిగిరి అప్పారావు, ఎంపీడీవో కే నరసింహారావు, తరంపూడి వైద్యాలయ డాక్టర్ పావని, గ్రామ కార్యదర్శులు వెంకటేష్ మరియు ఎస్తేరు, లబ్ధిదారులు, ఆశావర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చెక్ రిపబ్లిక్ యూనివర్సిటీలో కాల్పులు - 15 మంది దుర్మరణం

చెక్ రిపబ్లిక్ దేశంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రాగ్ నగరంలోని చార్ల్స్ యూనివర్సిటీలో ఓ దుండగుడు కాల్పులకు తెగబడటంతో ఏకంగా 15 మంది మృతి చెందారు. మరో 30 మంది గాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని మట్టుబెట్టారు. యూనివర్సిటీలోని ఆర్ట్స్ విభాగం వద్ద ఈ దారుణం చోటుచేసుకుంది.

కాగా, నిందితుడు తొలుత తన తండ్రిని చంపి ఆపై యూనివర్సిటీలో కాల్పులకు తెగబడ్డట్టు తెలుస్తోంది. నిందితుడి కోసం పోలీసుల గాలింపు చేపట్టిన తరుణంలోనే ప్రాగ్ నగరానికి చేరుకున్న అతడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీస్ చీఫ్ మార్టిన్ వాండ్రాసెక్ పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకునేందుకు ప్రాగ్ వస్తున్న నిందితుడి కోసం పోలీసులు ఆర్ట్స్ విభాగం భవంతిలో గాలిస్తుండగా అతడు మరో భవనంలోకి వెళ్లాడు. కాగా, రష్యాలో గతంలో ఇలాంటి ఓ ఘటనే జరిగిందని, దాని స్ఫూర్తితో నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.

ఘటనపై చెక్ రిపబ్లిక్ అధ్యక్షుడు దిగ్భ్రాంతికి లోనయ్యారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఘటనపై ఇతర బరోపా దేశాధినేతలు విచారం వ్యక్తం చేశారు. 1993లో స్వతంత్ర దేశంగా అవతరించిన తరువాత జరిగిన అత్యంత దారుణమైన కాల్పుల ఘటన ఇదే కావడంతో యావత్ దేశం షాక్‌లో కూరుకుపోయింది.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గీతం యూనివర్సిటీ విద్యార్థుల బైకు ర్యాలీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషికొండలో ఉన్న గీతం యూనివర్సిటీలో గీతం వైఎస్ఆర్సిపి యూత్ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పైస్సార్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అళ్ల శివ గణేష్ విచ్చేసి జెండా ఊపి బైక్ ర్యాలీని గీతం యూనివర్సిటీ నుండి ప్రారంభించారు. ఈ మేరకు యువత ఎంతో ఆనందంతో కేరింతల కొడుతూ రుషికొండ గీతం యూనివర్సిటీ నుండి సాగర్ నగర్, జోడు గుళ్ళపాలెం మీదుగా పుడా పార్క్, పార్క్ హొటల్ జంక్షన్ వైఎస్ఆర్ విగ్రహం వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారుగా 10 కిలోమీటర్ల మీదుగా కొనసాగిన ఈ బైక్ ర్యాలీ ఎంతో నిర్విరామంగా ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు అళ్ల శివగణేష్ బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి 50 కేజల భారీ కేకిని కట్ చేసి అభిమానులకి, యువతకి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అళ్ల శివ గణేష్ మాట్లాడుతూ నేడు ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గీతం యూనివర్సిటీ విద్యార్థినీవిద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్నదం హర్షణీయమని కొనియాడారు. గీతం యూనివర్సిటీ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులకు ఎన్ని ప్రలోభాలు పెట్టినా కూడా ఈరోజు స్వచ్ఛందంగా వారు ముందుకు వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొనడం ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద వారికున్న ఆదరభిమానాలు నిదర్శనమని పేర్కొన్నారు. ఏదేమైనా రానున్న కాలంలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించే దిశగా కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో భారీఎత్తున సేవా కార్యక్రమాలను వైఎస్సార్సీపీ శ్రేణులు చేపట్టాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో మొక్కలు నాటడంతో పాటు అన్నదానం, వస్త్రదానాలు చేస్తున్నారు. అస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్నారు. రక్తదాన శిబిరాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో సీఎం జగన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తా యన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ నాయకులు లోడగల రామ్మోహన్, నిర్వాహకులు బీసెట్టి ప్రదీప్, జలగం లికిత్, భార్గవ్, లోకేష్, మోహన్ మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

కొత్తపల్లి బుచ్చయ్యపేట గ్రామంలో పర్యటించిన రత్నాకర్

సొంత నిధులతో హైస్కూల్‌లో ఎల్‌ఈడీ లైట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలం కొత్తపల్లి బుచ్చయ్యపేట గ్రామంలో శుక్రవారం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యటించారు. ముందుగా గ్రామంలో గల ఎంపీపీ, జెడ్పీ హై స్కూల్‌ను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు, సమస్యలు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్లాస్‌రూంలో పిల్లలను కలిసి భవిష్యత్‌లో ఏం కావాలని నిర్ణ యించుకున్నారో దానిపై దృష్టి సారించి మీరు అనుకున్నది సాధించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే నేడు-నేడు ద్వారా పాఠశాలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అయితే హైస్కూల్‌కు సెక్యూరిటీ గార్డు లేకపోవడంతో ఆకతాయులు పలు వస్తువులను ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు వివరించారు. వెంటనే సెక్యూరిటీ గార్డు నియామానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఆకతాయిలను గుర్తించి చెబితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే హైస్కూల్ ఆవరణలో తన సొంత నిధులతో రెండు ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించిన రత్నాకర్‌కు ఇక్కడగల పలు సమస్యలను ఆరోగ్య సిబ్బంది వివరించారు. మోటారు పనిచేయక నీరు సరఫరా లేదని, అవసరమైన పలు వస్తువులుకూడా లేవని వివరించారు. ఇంకా పలు సమస్యలను రత్నాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ గల మోటారును రిపేరు చేయించాలని సూచించారు. అలాగే తక్షణమే తన సొంత నిధులతో ఆరోగ్య కేంద్రానికి రెండు సిలెన్ స్టాండ్లు, ఒక ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేస్తామని రత్నాకర్ తెలిపారు. ఇంకా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంను పరిశీలించి ప్రతీ నెల బాలింతలకు ఇచ్చే పౌష్టికాహార కిట్లను రత్నాకర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే సచివాలయంను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ కన్నం శ్యామ్‌సన్, బుచ్చయ్య పేట సర్పంచ్ కోన నాయుడు, ఉడి చినబాబు, బుదిరెడ్డి రామారావు, తిరి రామారావు, సీహెచ్ మురళి, మలపురెడ్డి చిరంజివి, మాజీ సర్పంచ్ మలపురెడ్డి అప్పారావు, బద్ది చెల్లయ్య నాయుడు, గ్రామ యువకులతోపాటు వేగి దొరబాబు, గొంతిన లోవలప్పారావు, రాజు, దాడి కృష్ణ, వేగి పవన్‌కుమార్, యల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమత కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ గణిత విభాగ అధిపతి ప్రొఫెసర్ ఎన్. రామకృష్ణ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఎవ్వుడో 130 సంవత్సరాల కిందటే ఈ ప్రపంచమే ఆశ్చర్యపోయే గణిత మేధావి ఇండియాలో పుట్టాడు. ఆయన ఆలోచనలు చేసిన లెక్కలు వేసిన ఫార్ములాలు అన్ని అద్భుతమే. అందుకే గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం జాతీయ గణిత దినోత్సవాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 22న రామానుజన్ పుట్టినరోజున నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అనంతరం కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ నువ్వాను కనిపెట్టిన భారతీయులు గణిత శాస్త్రానికి అద్భుతమైన కానుక ఇచ్చారని, దశాంశ పద్ధతిని గుర్తించింది భారతీయులే అని తెలియజేశారు. తర్వాత కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యంత చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో తనుకున్న పట్టును చాటుకున్న రామానుజన్ మాథ్ జీనియస్‌గా పేరుగాంచారు అని తెలియజేశారు. అనంతరం వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత అధ్యాపకులు అదిలక్ష్మి, అనురాధ, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావి రామానుజన్

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో దిమిలి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రసాదరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరిగా నిలవటం మన దేశానికే గర్వకారణం అన్నారు. చిన్న వయసులోనే గణితశాస్త్రంతో అనుభందం ఏర్పరచుకున్న రామానుజన్ గణితంలో అసాధారణ ప్రతిభ కనపరిచేవాడని, ఆ వయసులోనే త్రికోణమితి మీద రాసిన ఘనుడన్నారు. శ్రీనివాస రామానుజన్ లాంటి మహనుభావులను స్మరించుకుంటూ వారి అడుగుజాడలలో నడవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని అన్నారు.అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయులు జి.చంద్రశేఖర్, యమ్.మహేశ్వరిలు విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, డిజేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యూరేటెడ్ లివింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని మెడ్‌టెక్ జోన్‌లో మొదటి గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్యూరేటెడ్ లివింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దివ్యశ్రీ గ్రూప్ ఆల్టర్నేటివ్ హౌసింగ్ కంపెనీ విశాఖపట్నంలోని మెడ్‌టెక్ జోన్‌లో తన మొదటి గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్‌ను శుక్రవారం ప్రారంభించింది. రెండు దశల్లో 500 పడకలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఫేజ్ వన్‌లో ఒక ఎకరం క్యాంపస్‌లో యాభై వేల చదరపు అడుగులలో నిర్మించిన 250 పడకలను పంపిణీ చేసింది. ఏఎంటీజెడ్ ఆవరణలో పనిచేస్తున్న కంపెనీల ఉద్యోగులు, ఏఎంటీజెడ్‌లో చదివే విద్యార్థుల ఉపయోగం కోసం ఈ వసతి ఉద్దేశించబడింది. ఇక్కడ భూమిని ఏఎంటీజెడ్ లీజు కమ్ సేల్ ప్రాతిపదికన కేటాయించింది. సీఎల్ఎస్ఎల్ పెట్టుబడి పెట్టింది. ఈనాటికి ఏఎంటీజెడ్ క్యాంపస్‌లో ఉన్న ఏకైక గృహ సదుపాయం ఇది.

రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాల నుంచి పారిశ్రామికీకరణకు లభిస్తున్న మద్దతును పరిగణనలోకి తీసుకుంటే వేగంగా పుంజుకుంటుంది. తయారీ కంపెనీలు ఖర్చు ఆదా, సమర్థత, వ్యాపార కొనసాగింపు కారణాల కోసం క్యాంపస్‌లలో కొంతమంది లేదా అందరు ఉద్యోగులను కోరుకుంటాయి. భారతదేశం అంతటా ప్రభుత్వ రంగ సంస్థలు, పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌లు, ఇలాంటి సంస్థలతో చురుకుగా సహకరించడం ద్వారా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. దివ్యశ్రీ గ్రూప్ ఆల్టర్నేటివ్ హౌసింగ్ విభాగం దాని ఫ్లాగ్‌షిప్ కంపెనీ క్యూరేటెడ్ లివింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది. ఢిల్లీ, పూణే, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, డెహ్రాడూన్, దుర్గాపూర్‌లో స్టూడెంట్ హౌసింగ్, ఇండస్ట్రియల్ హౌసింగ్ సబ్ వెర్టికల్స్ సబ్ వెర్టికల్స్ హౌసింగ్‌లలో సుమారు పది వేలు పడకలను నిర్వహిస్తోంది. వారి క్లయింట్లలో ఆఈఏపీ యూనివర్సిటీ, మణిపాల్ గ్రూప్, పీఎస్ఆర్వీజేఐటీ, డీవై పాటిల్, బజాజ్ ఉన్నాయి. కంపెనీ ఇటీవల పశ్చిమ బెంగాలలోని దుర్గాపూర్‌లో ఎన్ఎస్హెచ్ఎం అకాడమీ క్యాంపస్‌లో 766 పడకల స్టూడెంట్ హౌసింగ్ వసతిని కొనుగోలు చేసింది. వర్టికల్‌లో ఆరోగ్యకరమైన 1:1 నిష్పత్తిలో లీజు బెడ్‌లు, ఓన్డ్ బెడ్‌లు ఉన్నాయి, మొదటి సందర్భంలో ప్రాపర్టీలను లీజుకు తీసుకుని, ఆపరేట్ చేసే సమయంలో భవనాలు కొనుగోలు చేయబడతాయి, నిర్మించబడతాయి.

ఈ సందర్భంగా ఏఎంటీజెడ్ ఎండీ, సీఈవో డాక్టర్ జితేంద్ర శర్మ మాట్లాడుతూ ఏఎంటీజెడ్ క్యాంపస్‌కు సరికొత్త అనుబంధంగా ఐవీ లీగ్ అభివృద్ధిని ప్రోత్సహించే వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా సౌలభ్యం, కమ్యూనిటీ ప్రత్యేకమైన సమ్మేళనాన్ని అందించడం ద్వారా క్యాంపస్ సంస్కృతికి దోహదపడేందుకు కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జై కిషన్ చల్లా మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో భారతదేశం అంతటా కనీసం 25000 పడకలను సొంతం చేసుకుంటూ 50000 పడకల కార్యాచరణకు ఎదగాలనే ఆలోచన ఉందన్నారు. దీని కోసం యూఎస్డీ 200 మిలియన్లను సేకరించడం ద్వారా ఒక ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించే ప్రక్రియలో ఉన్నామని తెలిపారు.

న్యాయపరమైన అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ అంగన్వాడి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని 11వ రోజు ఉద్యమం సాగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం దీక్షా శిబిరం నుండి శుక్రవారం ర్యాలీగా పరవాడ సబ్ స్టేషన్ వరకు నిర్వహించి జంక్షన్లో మానవహారం ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వివి రమణ అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎం రమణి మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యుయిటి అమలు కోసం, పిల్లలు, గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు, నిధుల పెంపు కోసం గత 10 రోజులుగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు మినీలు, నిరవధిక సమ్మె చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదు శాంతియుతంగా దశలవారీ ఆందోళన చేసినా ప్రభుత్వ స్పందించనందున తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే అని స్పష్టం చేశారు. సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులో దిగి అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు వగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో తెలంగాణ కంటే వెయ్యిరూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు అని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అన్నారు. అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పుష్ప, సీహెచ్ దేవి, ఎం రమణి, ముత్యాలమ్మ, జి అమ్మాజి, ఈశ్వరమ్మ లక్ష్మి పార్వతి సిఐటియు నాయకులు పిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోషా ఆసుపత్రిలో అలియన్స్ క్లబ్ విశాఖపట్నం వారి 10 రూపాయలకే భోజనాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో అలియన్స్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పేషంట్ల సహాయకులకు 13 రోజుల పాటు 10 రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించారు. వివేకానంద సంస్థ వారిని ఆదర్శంగా తీసుకుని వివిధ దాతలు ముందుకు వచ్చి పేషంట్ల సహాయకులకు ఈ భోజనాలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో ఈ భోజనాల అవసరం చాలా ఉందని, దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఆహ్వానం

హాస్య దర్బార్

సకల కళా ప్రాంగణం

ప్రత్యేక వినోదలహరి

శ్రీ ఎస్.ఎస్.నాయుడు , శ్రీ కోరుకొండ రంగారావు గార్ల ఆధ్వర్యంలో

నవ్వుల సునామీ

2 గంటల పాటు నిర్విరామంగా

కామెడీ స్కిట్స్, బోక్స్‌తో "నవ్వుల సునామీ" సృష్టించడానికి
మీ ముందుకు "హాస్య దర్బార్" వస్తోంది.

తేది: 24-12-2023 (ఆదివారం)

సమయం : సా॥6.00గం॥ల నుండి

వేదిక: విశాఖ పౌర గ్రంథాలయం, హాల్ నెం.1

అందరూ ఆహ్వానితులే...

విశాఖ హాస్యప్రియులు అందరూ హాజరై
"నవ్వులజల్లు"లను ఆస్వాదిస్తారని కోరుకుంటున్నాము.

శ్రీమతి వెలగల పద్మజారెడ్డి, గౌరవాధ్యక్షురాలు

శ్రీ ఎస్.ఎస్.నాయుడు
కృతజ్ఞతాపత్రక అధ్యక్షులు
9989723128

శ్రీ కొల్లూరు సోమేశ్వరరావు
అధ్యక్షులు

శ్రీ కోరుకొండ రంగారావు
ప్రధాన కార్యదర్శి
సీనియర్ వర్కర్స్ కాలనీ హోల్డర్స్
9885498444

శ్రీ జి.వి. శ్రీనాథ్
కోఆర్డినేటర్

దేముని గుమ్మం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందిన దేముని గుమ్మం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం దేవాలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, కార్యనిర్వహణ అధికారిణి టి. రాజసులోచన, ధర్మకర్తల మండలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన క్యూలైన్లు, పామియానాలు కళ్లు మిరుమిట్లు గొలిపేవిధంగా విద్యుత్ అలంకరణ, వివిధ రకాలపూలతో అలయాన్ని అలంకరణ చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారు జాము రెండున్నర గంటలకు శ్రీ స్వామివారి సుప్రభాత సేవ, నాలుగు గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునే భక్తులకు శ్రీ స్వామి వారు శ్రీరంగనాథ స్వామిగా దర్శనమివ్వనున్నారు. అదే విధంగా మూలవిరాట్ స్వామి వారు శ్రీ నరసింహావతారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఉచిత దర్శనం, మంచినీటి సౌకర్యం, భక్తుల ధనసహాయంతో ఉచిత ప్రసాద వితరణ లడ్డు, పులిహోర పంపిణీ, వంటి ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను దేవాలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, కార్యనిర్వహణాధికారిణి టి. రాజసులోచన, ఉత్సవ అధికారులు ఎం. శ్రీధర్, కీర్తి అదినారాయణ, ఆలయ మాజీ చైర్మన్ సకల గోవిందరావు, ధర్మకర్తలు సుంకర వెంకటేశ్వర రావు, సూరెత్తి చిన్న సన్యాసిరావు, ముమ్మిని పైడిరాజు, శ్రీధరాల కోమలి రామ్మోహన్, రాజాన లక్ష్మి శ్రీనివాస రావు, బెల్లాన అనురాధ, ఎక్స్ అఫీషియో మెంబర్ పులఖండం గిరిబాబులు పర్యవేక్షించారు. దేవాలయ సిబ్బంది శ్రీహరిసేవ వాలంటీర్లు, పోలీసు సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లు చేయించుకుంటున్న ప్రజలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో 3 దశల్లో 45 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. కంటి ఆపరేషన్ చేయించుకుంటున్న వారికి వివేకానంద సొసైటీ గౌరవాధ్యక్షులు డా॥ జహీర్ అహ్మద్ పండ్లు, బ్రెడ్, టవల్స్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి నెలలో కూడా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మరియు రౌండ్ టేబుల్ వారిని అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు అప్పారావు, కె.వి శర్మ, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ బౌద్ధ క్షేత్రం " బొజ్జన్న కొండను" సందర్శించిన బౌద్ధ బిక్షువులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో అనకాపల్లి మణిహారం, మండలంలోని శంకరంలో గల అతి ప్రాచీన బౌద్ధ పర్యాటక క్షేత్రం "బొజ్జన్న కొండ" ను జాతీయ స్థాయి మహా బోధి సొసైటీ బెంగుళూరుకు చెందిన బౌద్ధ భిక్షువులు 40 మంది సందర్శించి కొండపై గుహలో గల బుద్ధ స్తూపం, చైత్యముల వద్ద క్యాండీల్స్ వెలిగించి, పూలు, పండ్లు సమర్పించి భగవాన్ బుద్ధునికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు. భగవాన్ బుద్ధుని శాంతి, అహింస, కరుణ, ధర్మములను ప్రతీ ఒక్కరూ పాటించి ప్రపంచ శాంతికి దోహద పడాలని ఉద్భోధించారు. బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ మాటూరి శ్రీనివాస్ బౌద్ధ భిక్షువులకు బొజ్జన్న కొండ చరిత్రను గూర్చి దాని విశిష్టత, ప్రాముఖ్యతలను గూర్చి బౌద్ధ భిక్షువులకు వివరించారు. బౌద్ధ భిక్షువులు బొజ్జన్నకొండ, లింగాల కొండల ఆసాంతం సందర్శించి ఇటువంటి బౌద్ధ క్షేత్రం ఇక్కడ నిర్మించటం అలాగే ఈ బొజ్జన్న కొండను అభివృద్ధి దిశలో పనులు జరుగుతుండటం పట్ల తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ మాటూరి శ్రీనివాస్, కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్,సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు.

బౌద్ధ సంఘాల సమాఖ్య ప్రచార కార్యదర్శి బల్లా నాగభూషణము, సమాఖ్య కోశాధికారి పెయ్యిల సిద్ధార్థ, సభ్యులు ధమ్మ చారి, రావూరి విజయ కుమార్, బత్తుల గౌతమ్, బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నేల పూడి బాల రాజు, గిలకల అప్పారావు, వి.వి.దుర్గారావు, సిరికి సింహాద్రి, బి.వి.వి. రమణ, పల్లా బాబు,కె.జయ రాజ్, బి. జాన్ బాబు పర్యాటక సందర్శకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024 జనవరి నెల 16వ తేదీ కనుమ పండుగ నాడువిశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యర్యంలో "బౌద్ధ మేళా"ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు బల్లా నాగభూషణము తెలియ చేసారు.

ఒక శాతం సెస్ ను జమ చేయాలి

విజయనగరం: ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో జరిగే నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల్లో ఒక శాతం సెస్‌ను ప్రతి నెలా నిర్మాణ మండలికి అందజేయాలని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం 1996 పై సమీక్షా సమావేశం నిర్వహించారు. సెస్ వసూలుపై సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జేసీ మాట్లాడుతూ పలు నిర్మాణ పనులు చేపట్టే ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం కింద ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ భవన, ఇతర నిర్మాణాల మీద వచ్చే ఆదాయంలో ఒక శాతం సెస్‌ను మండలికి జమ చేయాలన్నారు. ఒక శాతం సెస్ వసూళ్లపై మండలికి కార్మిక శాఖ ప్రతి నెలా నివేదికను యాన్యూవల్ రిటర్నును పంపాలని చెప్పారు. ఒక శాతం సెస్ మండలికి సక్రమంగా జమ చేస్తున్నారా లేదా నివేదికలు పంపుతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు.

ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ప్రసాద రావు, పరిశ్రమల శాఖ జి.ఎం పాపారావు, డి.పి.ఓ, ఆర్ అండ్ బి ఈ ఈ లు, పలు శాఖలకు చెందిన అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిరాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పుట్టినిల్లు పెదముషిడివాడ

పరవాడ (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు పుట్టినిల్లుగా మారింది. వాగులు, గెడ్డలు, చెరువులు అధికార పార్టీ నాయకులు అండదండలతో ఎవరు పడితే వారు సర్వేనెంబర్ 180, 367లో దర్జాగా ఆక్రమించుకొని కబ్జా చేస్తున్న సంబంధించిన అధికారులు మాత్రం నిమ్మకి నీరెత్తినట్టు వ్యవహరించడం పై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. రాత్రి వేళల్లో గ్రావెల్. అక్రమంగా తరలిపోతున్న ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిఘా పెట్టకపోవడంపై వారితో కుమ్మక్కైనట్టు వినిపిస్తుంది. వీటిపై స్థానికులు సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ చేయక పోవడంపై అధికార పార్టీ నాయకులకు భయపడుతున్నట్లు ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీటిపై ఉన్నత ధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టి విలువైన ప్రభుత్వ భూములను, ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై స్థానిక వీఆర్వో ను వివరణ కోరగా ఇక్కడ ఎటువంటి ఆక్రమణలు జరగటం లేదని, గ్రావెల్ తరలింపుకు అవకాశం లేనట్టు తెలిపారు.

నిర్యాణము

మా తల్లిగారైన

శ్రీమతి సూరంపూడి భాస్కరరత్నం గారు

(W/o (లేటు) శ్రీ సూరంపూడి లక్ష్మీ నరసింహారావు గారు)

(హైదరాబాదులో) పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాను.

అంత్యేష్టి కార్యక్రమములు హైదరాబాద్‌లో మా స్వగృహము Blossom Heights, near Kollur, Hyderabad, Telangana -502300 నందు జరుపబడును.

22-12-2023 (శుక్రవారం) దశాహం (10వ రోజు) ధర్మోదకములు.

23-12-2023 (శనివారం) (11వ రోజు) షోడశము

24-12-2023 (ఆదివారం) (12వ రోజు) సపిండీకరణము, వైతరణి గోదానము, దశదానాలు, వైకుంఠ సమారాధన మరియు మహా దాశీర్వచనములు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

ఇట్లు కుమారుడు

సూరంపూడి వీరహనుమంతరావు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676